తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం-09-అక్టోబర్-2025 | సంపుటి:3 | సంచిక:132 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in

# బీసీ రిజర్వేషన్ల అంశంపై వాడివేడిగా వాదనలు



- నేడు మధ్యాహ్నం తదుపరి వాదనలు వింటామన్న హైకోర్టు
- రిజర్వేషన్లు 50 శాతం దాటడం రాజ్యాంగ విరుద్ధమన్న పిటిషనర్
- సమగ్ర అధ్యయనం తర్వాతే బిల్లు తీసుకువచ్చామన్న ప్రభుత్వం

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేసింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీ చేస్తే స్టే ఇవ్వాలని పిటిషనర్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ జీవోను పలువురు హైకోర్టులో సవాల్ చేశారు. మరోవైపు, బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్. కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నాయకులు ఇంప్లీడ్ అయ్యారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.

పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, రిజర్వేషన్లు 50 శాతం దాటడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50 శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని అన్నారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ సీలింగ్ వర్తించదని పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదని కోర్టుకు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ జనాభాను పరిగణనలోకి తీసుకోకుండా బీసీ రిజర్వేషన్లు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధ ఎన్నికల నిర్వహణకు తాము వ్యతిరేకం కాదని, రాజ్యాంగ విరుద్ధంగా నిర్వహిస్తే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తరపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయని కోర్టుకు తెలిపారు. రాజకీయాలకతీతంగా మద్దతు లభించిన తర్వాత జీవోపై స్టే ఇవ్వాలని కోరడం సరికాదని అన్నారు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు.

మిగతా 2లో..

## బీఆర్ఎస్ ఛలో బస్ భవన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

- ఆత్మపరిశీలన చేసుకోవాలి.. పొన్నం సూచన
- మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు" అంటూ ఎద్దేవా
- కాంగ్రెస్ ప్రభుత్వ సంస్కరణలు - ఆర్టీసీ పునరుద్ధరణ దిశగా అడుగులు
- గత ప్రభుత్వం ఆర్టీసీని ధ్వంసం చేసింది
- ఛార్జీలు పెంచలేదు, సంస్థ లాభాల దిశగా అడుగులు



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ''ఛలో బస్ భవన్'' కార్యక్రమంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. ఈ కార్యక్రమం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే చేపడుతున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు ఆ కార్యక్రమానికి వెళ్లే ముందు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. ''ఛలో బస్ భవన్'' పేరుతో బీఆర్ఎస్ పార్టీ అనవసర రాజకీయ కుట్రకు తెరలేపుతోందని వ్యాఖ్యానించారు.

మిగతా 2లో..

## ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై నెల రోజుల్లో 14,950 ఫిర్యాదులు

- బిల్లులు పెండిగ్, అధికారుల అక్రమాలపైనే అధిక సంఖ్యలో ఫిర్యాదులు



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టినా కొంతమంది అధికారులు మాత్రం అవినీతి దారిలోనే నడుస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లోనూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వం లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కాల్ సెంటర్లను ఏర్పాటు చేసింది. ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదుల కోసం ప్రభుత్వం గత నెల 11న టోల్‌ఫ్రీ నంబరు 1800 599 5991ను ప్రారంభించింది. ఆదివారం మినహా మిగతా రోజుల్లో ప్రజలు ఈ నంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చు. నెల రోజుల్లోపే 14,950 ఫిర్యాదులు అందాయి. వీటిలో ఎక్కువ శాతం బిల్లులు పెండిర్గ్లో ఉండడం, అధికారుల అవకతవకలపై ఉన్నాయి. జిల్లా స్థాయిలో ఈఈల వద్ద ఇళ్ల ఆమోదం, ఆధార్ అప్‌డేట్, జియో ట్యాగింగ్, ఆర్థిక శాఖ అనుమతులలో జాప్యం వంటి అంశాలపై కూడా లబ్ధిదారులు కాల్ సెంటర్‌ను సంప్రదిస్తున్నారు. ఇంటి పునాది దశ పూర్తయ్యాక యాప్‌లో బిల్లులు అప్‌లోడ్ చేసినప్పటికీ, బ్యాంకు కేవైసీ అప్‌డేట్ లేకపోవడం వల్ల బిల్లుల విడుదల ఆగిపోతున్నట్లు తెలిసింది. ఈ లోపాన్ని అక్రమార్కులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

మిగతా 2లో..



## అడ్లూరికి పొన్నం క్షమాపణలు

- ఆయన్ను ఉద్దేశించి తానేమీ అనలేదని వెల్లడి
- టీపీసీసీ చీఫ్ చొరవతో సద్దుమణిగిన వివాదం
- సమస్య ఇంతటితో ముగిసిపోయింది: అడ్లూరి
- మంత్రులు బాధ్యతగా మాట్లాడాలి: మహేశ్

2లో

# తెలంగాణలో రెండు దగ్గు మందులపై నిషేధం



- ప్రభుత్వం అత్యవసర ఉత్తర్వులు
- కల్తీపై నిర్ధారణ, తక్షణ చర్య
- ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయం నిషేధం
- వైద్యుల హెచ్చరిక : చిన్నారులకు జాగ్రత్త

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో రెండు దగ్గు మందులను తక్షణం నిషేధిస్తూ తెలంగాణ ప్రభుత్వం అత్యవసర ఉత్తర్వులు జారీ చేసింది. 'రీలైఫ్' మరియు 'రెస్పీఫ్రెష్‌టీఆర్' అనే దగ్గు సిరప్‌లను ఇకపై విక్రయించకూడదని డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

మిగతా 2లో..

## నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్లనే సీఎం మోసం చేస్తున్నారు

### ఉద్యోగాలు వచ్చిన వారిపై కోపం లేదు

### గ్రూప్-1పై కవిత సంచలన వ్యాఖ్యలు



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో కొంతమందికి ఉద్యోగాలు ఇవ్వడానికే గ్రూప్ 1 పెట్టారా..? అని ఆమె ప్రశ్నించారు. తెలిసో, తెలియకో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదని పేర్కొన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్లనే సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు కవిత. ఉద్యోగాలు వచ్చిన అభ్యర్థుల పేపర్లను బయట పెట్టమని పరీక్ష రాసిన అభ్యర్థులు అడుగుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినట్లు అబద్ధపు ప్రచారం చేస్తుందని కవిత ఆరోపించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ని స్వయంగా కలుస్తానని ఆమె స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని సూచించారు. విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని కవిత హెచ్చరించారు.

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్నేపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# బీసీ రిజర్వేషన్ల అంశంపై వాడివేడిగా వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని, కానీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచవచ్చని తెలిపారు. శాసన వ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరని సింఘ్వీ అన్నారు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసన వ్యవస్థదే నిర్ణయమని అన్నారు. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారని కోర్టుకు తెలిపారు. కానీ నెలల పాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదని, బిల్లును ఆమోదించడం లేదు లేదా తిరస్కరించడం లేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వారి చర్యల వల్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని అన్నారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఈ ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులు ఉన్నాయని అన్నారు. ఈ సమయంలో స్టే ఇవ్వడం సరికాదని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సమగ్ర అధ్యయనం తర్వాతే ఈ బిల్లును ప్రభుత్వం తీసుకువచ్చిందని, పూర్తి వాదనలు విన్న తర్వాత నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# అడ్లూరికి పొన్నం క్షమాపణలు

హైదరాబాద్,అక్టోబర్ 8 (తెలంగాణ ముచ్చట్లు):

మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌ల మధ్య వివాదం ఎట్టకేలకు సద్దుమణిగింది. చినికి చినికి గాలివానలా మారిన ఈ వివాదం.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ చొరవతో టీ కప్పులో తుపానులా తేలిపోయింది. మహేశ్‌గౌడ్ నివాసంలో అడ్లూరి లక్ష్మణ్‌కు పొన్నం క్షమాపణ చెప్పడంతో వివాదం సమసిపోయింది. మంగళవారం మంత్రులిద్దరితో మాట్లాడిన మహేశ్‌గౌడ్.. బుధవారం తన నివాసానికి రావాలని ఇద్దరికీ సూచించారు. ఈ నేపథ్యంలో మంత్రులిద్దరూ ఉదయం మహేశ్‌గౌడ్ ఇంటికి వెళ్లారు. ఆయన సమక్షంలో పొన్నం, అడ్లూరి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, రాజ్‌ఠాకూర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, పార్టీ నేతలు ఈరవత్రి అనిల్, శివసేనారెడ్డి, వినయ్‌కుమార్‌లూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బయట ప్రచారం జరుగుతున్నట్లుగా మంత్రి అడ్లూరిని ఉద్దేశించి తాను ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదన్నారు. కానీ, జరిగిన ప్రచారానికి ఆయన బాధపడ్డారని చెప్పారు. ఇందుకుగాను వ్యక్తిగతంగా అడ్లూరి లక్ష్మణ్‌కు తాను క్షమాపణలు చెబుతున్నానన్నారు. సామాజిక న్యాయానికి చాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని, అలాంటి పార్టీలో పుట్టి పెరిగిన తనకు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌లకు పార్టీ సంక్షేమం తప్ప ఎలాంటి దురుద్దేశాలూ లేవని చెప్పారు. తామంతా ఐక్యంగా సామాజిక న్యాయ సాధన లక్ష్యం కోసం పని చేస్తామన్నారు. తాను కరీంనగర్‌లో మాదిగ సామాజిక వర్గం వారితో కలిసి పెరిగిన వాడినని తెలిపారు. ఇకపై ఎలాంటి అపోహలకు తావుండొద్దని విజ్ఞప్తి చేశారు. కాగా, టీపీసీసీ చీఫ్ సమక్షంలో భేటీకి ముందే జరిగిన ఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన కూడా విడుదల చేశారు.



**సమస్య ఇంతటితో ముగిసింది: అడ్లూరి**

పొన్నం ప్రభాకర్ క్షమాపణలు కోరడంతో సమస్య ముగిసిపోయిందని అడ్లూరి లక్ష్మణ్ ప్రకటించారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, జెండా మోసిన తనకు మంత్రిగా అవకాశమూ ఇచ్చిందని అన్నారు. తాను పార్టీ గీత దాటే వ్యక్తిని కాదని చెప్పారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తానని, కానీ ఆయన వ్యాఖ్యల పట్ల తన మాదిగ జాతి బాధపడిందని తెలిపారు. ఆయన క్షమాపణలు చెప్పడంతో సమస్య సమసిపోయిందన్నారు.

**మంత్రులు బాధ్యతగా మాట్లాడాలి: మహేశ్‌గౌడ్**

మంత్రులు మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌ల మధ్య జరిగిన సంఘటన.. తమ కుటుంబ సమస్య అని చెప్పారు. ఈ ఘటన పట్ల చింతిస్తూ అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారన్నారు. ఈ సమస్యను ఇంతటితో ముగించాలని మాదిగ సామాజిక వర్గ నేతలకు విజ్ఞప్తి చేశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు కష్టపడి పైకి వచ్చిన నేతలని గుర్తుచేశారు. కాగా, 24 గంటల్లో పొన్నం క్షమాపణలు చెప్పాలంటూ లక్ష్మణ్ సామాజికవర్గం వారు డిమాండ్ చేయడమేగాక ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించడంతో బుధవారం కరీంనగర్‌లో ఉద్రిక్తత కొనసాగింది. కరీంనగర్‌లోని మంత్రి పొన్నం ఇంటి వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై నెల రోజుల్లో 14,950 పిర్యాదులు

(మొదటి పేజీ తరువాయి)

సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం ఏదులతండాకు చెందిన అంగోత్ తులసీబాయి కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి, పంచాయతీ కార్యదర్శి ఫొటో అప్‌లోడ్ చేయడానికి రూ.10,000 లంచం డిమాండ్ చేశారని, ఇప్పటికే రూ.5,000 చెల్లించానని ఫిర్యాదు చేశారు. విచారణలో ఆమె ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపినట్లు తేలింది.

ఇందిరమ్మ కమిటీ సభ్యుడిపై చర్య

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం పోలపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారుడు స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బిల్లు మంజూరుకు లంచం అడుగుతున్నారని ఫిర్యాదు చేయగా, విచారణలో అది నిజమని తేలింది. దీంతో ఆ సభ్యుడిని ఇందిరమ్మ కమిటీ నుంచి తొలగించారు.

ప్రభుత్వం హెచ్చరిక




హౌసింగ్ శాఖలో అవినీతి నిరోధక చర్యలను వేగవంతం చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారని, అవినీతి నిర్ధారణ అయితే సిబ్బందిని వెంటనే తొలగించి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ, లబ్ధిదారుల సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోంది.

# బీఆర్‌ఎస్ ఛలో బస్ భవన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ''ఆర్టీసీ కార్మికులపై గతంలో కేసులు పెట్టినవారే ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడే హక్కు వారికి లేదు,'' అని విమర్శించారు. ఆయన గుర్తుచేస్తూ, గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసినప్పుడు, ఆ సమయానికే సీఎం కేసీఆర్ కనీసం వారిని పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ పునరుద్ధరణ, పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల భద్రత కోసం కట్టుబడి ఉందని. ''గత ప్రభుత్వం వదిలిన బకాయిలను మేము చెల్లిస్తున్నాం. ఆర్టీసీని తిరిగి లాభదాయక దిశలోకి తీసుకువెళ్లేందుకు పలు సంస్కరణలు చేపట్టాం. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచలేదు,'' అని పొన్నం స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు కొనసాగిస్తూ ఆయన అన్నారు, ''మునుపటి ప్రభుత్వం గుడిని, గుడి లింగాన్ని మింగినట్టు ఆర్టీసీని కూడా పూర్తిగా ధ్వంసం చేసింది. కార్మికుల హక్కులు లెక్కచేయలేదు. కానీ మా ప్రభుత్వం ఆర్టీసీ పునరుద్ధరణకు కృషి చేస్తోంది. అవసరమైన చోట కొంతమేర ఛార్జీలు పెంచినా, అది సంస్థను నిలబెట్టే దిశలో తీసుకున్న నిర్ణయం మాత్రమే,'' అని వివరించారు. ప్రభుత్వం ఆర్టీసీ లాభదాయకంగా మారేలా సమగ్ర ప్రణాళికను అమలు చేస్తున్నదని. కార్మికుల సంక్షేమం కోసం కొత్త పథకాలు, ప్రయాణికుల సౌకర్యం కోసం ఆధునిక సేవలను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఇక మరోవైపు, సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ గురువారం ''ఛలో బస్ భవన్'' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

## నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్లనే సీఎం మోసం చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

రేపు (గురువారం) ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని హితవు పలికారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై కోపం లేదు.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే తమ కోపమంటూ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు..

## హెచ్చరించిన ఐఎండీ

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు తెలంగాణ, రాయలసీమ, ఇంటీరియర్ తమిళనాడు మీదుగా సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. ఒడిశా ఉత్తర తీర ప్రాంతం నుంచి తెలంగాణ వరకు ఇంటీరియర్ ఒడిశా, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. నైరుతి బంగాళాఖాతం తమిళనాడు తీరంలోని ఉపరితల ఆవర్తనం నుంచి కోస్తా కర్నాటక వరకు తమిళనాడు, రాయలసీమ, దక్షిణ ఇంటీరియర్ కర్నాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది.

ఈ క్రమంలో బుధవారం నల్గొండ, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరించింది. గురువారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశాలున్నాయని వాతా

# తెలంగాణలో రెండు దగ్గు మందులపై నిషేధం


(మొదటి పేజీ తరువాయి)

ఈ రెండు మందుల్లో కల్తీ పదార్థాలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో నిర్ధారించబడడంతో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంది.

కల్తీపై నిర్ధారణ, తక్షణ చర్య

అధికారుల సమాచారం ప్రకారం, ఈ రెండు దగ్గు సిరప్‌లు గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఫార్మా కంపెనీల ఉత్పత్తులు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 'కోల్‌డ్రిఫ్' అనే దగ్గు సిరప్ వాడిన చిన్నారులు మృత్యువాత పడ్డ ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా అప్రమత్తత ఏర్పడిరది. దీనిపై కేంద్రం మరియు పలు రాష్ట్రాలు దర్యాప్తు చేపట్టగా, తెలంగాణ ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుంది. డీసీఏ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. ఈ ద్రావకాలలో ప్రమాదకర రసాయనాల మోతాదు అధికంగా ఉన్నట్లు గుర్తించబడిరదని సమాచారం. ప్రస్తుతానికి అన్ని బ్యాచ్‌లను రీకాల్ చేయాలని సంబంధిత కంపెనీలకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయం నిషేధం



అధికారులు హెచ్చరిస్తూ పేర్కొన్నారు షెడ్యూల్ హెచ్ కింద ఉన్న మందులను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మడం చట్ట విరుద్ధం. అయినప్పటికీ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పలు ఔషధ దుకాణాలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు గుర్తించారు. కొంతమంది దుకాణదారులు ప్రతి నెలా 60 70 సిరప్‌లను ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్నారని అధికారులు తెలిపారు. సీజన్ సమయంలో ఈ అమ్మకాలు రెండు రెట్లు పెరుగుతున్నాయని, చిన్నారులు సహా అన్ని వయసుల ప్రజలు డాక్టర్ సలహా లేకుండా దగ్గు మందులను వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

షెడ్యూల్ హెచ్ అంటే ఏమిటి?

డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టంలోని షెడ్యూల్ హెచ్ కింద ఉన్న ఔషధాలు అంటే అర్హత పొందిన వైద్యుని చీటీ ఆధారంగా మాత్రమే విక్రయించాల్సిన మందులు. వీటిలో యాంటీబయోటిక్స్, హార్మోనల్ మందులు, దగ్గు చికిత్స మందులు వంటి పలు రకాల ఔషధాలు ఉంటాయి. ఈ జాబితా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మందికి ఈ అవగాహన లేకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు తెలిపారు.

వైద్యుల హెచ్చరిక చిన్నారులకు జాగ్రత్త

డైరెక్టరేట్ ఆఫ్ జనరల్ హెల్త్ సర్వీసెస్ వైద్యులకు, తల్లిదండ్రులకు స్పష్టమైన సూచనలు చేసింది. ఐదేళ్లలోపు పిల్లలకు ఏ రకమైన దగ్గు సిరప్ కూడా ఇవ్వకూడదని, అవసరమైతే మాత్రమే వైద్యుల పర్యవేక్షణలో ఇవ్వాలని సూచించింది. సాధారణ దగ్గు, జలుబు ఉంటే ఆవిరి పట్టడం, నీరు ఎక్కువగా తాగడం, శుభ్రత పాటించడం సరిపోతుందని పేర్కొంది.

అధికంగా దగ్గు మందులను వాడితే కిడ్నీలు, కాలేయం, నాడీ వ్యవస్థ మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయని. దీర్ఘకాలికంగా వాడితే మానసిక అస్థిరత, జ్ఞాపకశక్తి తగ్గడం, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరింది. వైద్యుని సలహా లేకుండా ఏ దగ్గు మందునూ కొనుగోలు చేయవద్దని, ఇప్పటికే కొనుగోలు చేసినట్లయితే వెంటనే వినియోగం ఆపాలని సూచించింది. అనుమానం ఉన్న సిరప్‌లను సమీప ఫార్మసీకి లేదా ఆరోగ్య అధికారులకు సమర్పించాలని తెలిపింది.

# నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

- షెడ్యూల్ ప్రకారం నేడు యథావిధిగా ఎన్నికల నోటిఫికేషన్
- రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు మార్గం సుగమం అయింది. నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలో షెడ్యూల్ ప్రకారం నేడు యథావిధిగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. నేడు ఉదయం 10.30 గంటల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తెలంగాణ ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. ఐదు దశల్లో జరిగే ఎన్నికల ప్రక్రియ ఈ నెల 9న ప్రారంభమై నవంబర్ 11న ముగుస్తుంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు 9న, సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికలకు 17న నోటిఫికేషన్ విడుదల చేస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. వివిధ కారణాలతో న్యాయస్థానాలు స్టే విధించిన కారణంగా 14 ఎంపీటీసీలు, 27 సర్పంచ్, 246 వార్డు స్థానాలకు ఎన్నికలను నిలిపివేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. తొలి విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ



ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ రేపు ప్రారంభమవుతుంది. నామినేషన్లకు చివరి తేదీ అక్టోబర్ 11, ఆ తర్వాత రోజు నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 15న ఉపసంహరణ గడువు ఉంది. రెండో విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 13న నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. నామినేషన్లకు చివరి తేదీ అక్టోబర్ 15, మరుసటి రోజు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ గడువు అక్టోబర్ 19.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# వనపర్తికి కేంద్రీయ విద్యాలయం మంజూరు పట్ల బిఆర్ఎస్ నాయకుల హర్షం

- పెద్దమందడి మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి

**పెద్దమందడి,అక్టోబర్8(తెలంగాణ ముచ్చట్లు):**



వనపర్తి జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడంపై పెద్దమందడి మండల బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ .. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముందుచూపుతో, మోజర్ల గ్రామ రైతులను స్వయంగా ఒప్పించి కేంద్రీయ విద్యాలయ స్థాపన కోసం భూమిని ప్రతిపాదించడం జరిగిందన్నారు అలాగే, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృషి మాజీ ఎంపీ రాములు చొరవతో వనపర్తిలో కేంద్రీయ విద్యాలయం ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది అని పేర్కొన్నారు.అదే విధంగా పెద్దమందడి మండలం మోజర్ల శివారులోని సర్వే నంబర్ 331లో ఉన్న ఎనిమిది ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు .ఆ భూమి జాతీయ రహదారి సమీపంలో ఉండటం వల్ల రవాణా సౌకర్యాల పరంగా ఈ ప్రాంతం అనుకూలంగా ఉందని, కాబట్టి కేంద్రీయ విద్యాలయం మోజర్ల గ్రామ శివారులోనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.కేంద్రీయ విద్యాలయం మంజూరుకు హర్షం వ్యక్తం చేస్తూ.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రాములకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేణు యాదవ్, మాజీ గ్రామ రైతుబంధు అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు చిత్తూరు కృష్ణారెడ్డి, సుద్దబాయి రాజు, మనీగిళ్ల రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ బాకీ కార్డు ఉద్యమం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చిల్కానగర్, అక్టోబర్ 8 (తెలంగాణ ముచ్చట్లు):**



మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా మోసం చేసిందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "బాకీ కార్డు" ఉద్యమంలో భాగంగా మల్లాపూర్ ప్రాంతంలో ఇంటింటా తిరిగి బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ఏ వర్గానికి కాంగ్రెస్ ఎంత బాకీ ఉందో ఇంటింటికి ఈ బాకీ కార్డుల ద్వారా వివరించి, వారి మోసాలను ఎండగట్టాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి” అని పిలుపునిచ్చారు.రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహిళా పథకాలు, యువజన ప్రోత్సాహక పథకాలు తదితర హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.“ప్రజలకు హామీల పేరుతో లక్షలాది రూపాయల బాకీ పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఆ మొత్తాలను చెల్లించాలి” అని డిమాండ్ చేశారు.“కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఏం చేశాడు?” అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద కంపెనీలు తగ్గించి మార్జిన్ ఇవ్వటం వల్ల వ్యాపారాలు నష్టపోతున్నాయి...

- మల్కాజిగిరి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

**మల్కాజిగిరి, అక్టోబర్ 8 (తెలంగాణ ముచ్చట్లు):**



చికెన్ పెద్ద కంపెనీలు చిన్న చిన్న చికెన్ షాప్ దుకాణదారులకు మార్జిన్ ను తగ్గించి, పేపర్ రేట్లకే ఇవ్వాలంటే, పూర్తిగా నష్టపోతున్నామని, మా సమస్యలను గుర్తించి చికెన్ షాప్స్ కు గతం లో ఇచ్చిన మార్జిన్ ను మళ్లీ కొనసాగించాలని మల్కాజిగిరి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పెద్ద కంపెనీ యాజమాన్యాలను కోరారు.
మల్కాజిగిరి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో బుధవారం వినాయక్ నగర్‌లోని చికెన్ షాప్ గోదాం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి రాజు షాపు యజమాన్యులు పెద్ద కంపెనీలు చిన్న షాపులపై ఆధారపడుతూ పేపర్ రేట్ల కంటే తక్కువ మార్జిన్ ఇవ్వడం వల్ల వ్యాపారాలు నష్టపోతున్నాయని, చికెన్ ధరలు పెరిగినా, తగ్గినా లాభాలు కంపెనీలకు, నష్టాలు మాకే వస్తున్నాయని, ఇలాంటి పరిస్థితులలో మా బ్రతుకులను కష్టతరంగా మారుస్తున్నాయని, ప్రభుత్వం, సంబంధిత కంపెనీలు మార్కెట్ పరిస్థితులను పరిశీలించి సరైన ధరలు నిర్ణయించి, ఒకే ధర విధానాన్ని పాటించాలని, ఇష్టానుసారం ధరలను పెంచడం లేదా తగ్గించడం చేయవద్దన్నారు. గతంలో మాధురి కంపెనీ పేపర్ రేట్ల కంటే 10 రూపాయల అధిక మార్జిన్ ఇచ్చినప్పుడు వ్యాపారం కొంత బాగుపడిందని, అలాంటి విధానంను మళ్లీ అమలు అయితే కొంత ఊరట కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్. నరేష్, ట్రెజరర్ కన్నా, నరేందర్ రెడ్డి, గోపాల్ నాయక్, ఖాసీం, రాజేష్, ఆరిఫ్, అజయ్ గౌడ్, సత్యనారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయి పర్యటన

- తూముకుంట మున్సిపాలిటీలో పరిశీలన
- నాళాల ఆక్రమణలు తొలగించాలని ఆదేశం

**హైడ్రాబాద్,అక్టోబర్8(తెలంగాణ ముచ్చట్లు):**

ప్రజావాణి ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ బుధవారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. దేవరాయాంజాల్ గ్రామంలోని సర్వే నంబర్లు 135, 136ల్లో రహదారి మార్గంలో ఉన్న వివాదాస్పద ప్రాంతాన్ని హైకోర్టు ఆదేశాల మేరకు పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ఆ ప్రాంతంలో కొత్తగా కోర్టు భవనం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో రహదారిని వెంటనే పునరుద్ధరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం దేవరాయాంజాల్ చెరువుకు వెళ్లే వరద కాలువ ఆక్రమణలను కూడా పరిశీలించారు.

**వరద కాలువ ఆక్రమణలు తొలగించాలని ఆదేశం**

తుర్కవాణి కుంట నుంచి దేవరాయాంజాల్ చెరువుకు వెళ్లే వరద కాలువ కబ్జా కావడం వల్ల నాలుగు కాలనీలు వరద ముప్పులో ఉన్నాయని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన రంగనాథ్ గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఆర్ఎస్సి మ్యాపుల ఆధారంగా కాలువ అసలు విస్తీర్ణాన్ని నిర్ధారించి ఆక్రమణలు తొలగించి పునరుద్ధరణ చేపట్టాలని ఆదేశించారు.
తరువాత తూముకుంట గ్రామంలోని వాసవి సుచిర్ ఇండియా లేఅవుట్ లో నాలా కుంచించుకుపోయిన అంశాన్ని ఆయన పరిశీలించారు. దేవరాయాంజాల్ చెరువు, పోతాయిపల్లి చెరువు నుంచి గుండ్లకుంట చెరువుకు వెళ్లే వరద కాలువ 9 మీటర్ల వెడల్పుతో ఉండాల్సిన చోట కేవలం 2 మీటర్లకు మాత్రమే పరిమితం చేయడంతో పరిసర ప్లాట్లు, ఇళ్ల ప్రాంతాలు నీట మునుగుతున్నాయని నివాసులు వివరించారు. ఇటీవల వర్షాలకు మునిగిపోయిన వీడియోలను వారు కమిషనర్‌కు చూపించారు. ఓపెన్ నాలా బదులు పైపులు వేయడం వల్లే సమస్య తలెత్తిందని అధికారులు తెలిపారు.
ఈ అంశంపై ఇరిగేషన్, హెచ్ఎండిఏ, మున్సిపాలిటీ అధికారులతో పాటు వెంచర్ యజమానులతో త్వరలో సమావేశం నిర్వహించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో హైడ్రా అదనపు కమిషనర్ ఎన్. అశోక్‌కుమార్, అదనపు సంచాలకుడు వర్ల పాపయ్య తదితర అధికారులు కమిషనర్‌తో ఉన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి తెలంగాణ దళిత సంఘాలు ఖండించాయి

**మేడ్చల్ జిల్లా, అక్టోబర్ 8 (తెలంగాణ ముచ్చట్లు):**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై ఒక న్యాయవాది దాడికి ప్రయత్నించడం దురదృష్టకరమైన సంఘటనగా తెలంగాణ దళిత సంఘాల ఐక్యసంఘం రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సానాది సాయిబాబ పేర్కొన్నారు.ఒక న్యాయవాదిగా ఉండి అత్యున్నత న్యాయస్థానం ప్రధానుడు పై దాడికి పూనుకోవడం అనాగరికం, హేయమైన చర్య అని సాయిబాబ అన్నారు. "న్యాయవ్య వస్థను గౌరవించాల్సిన వ్యక్తి ఈ విధంగా ప్రవర్తించడం మానవతా విరుద్ధం. ఈ దాడిని ప్రజాస్వామ్య, పార్లమెంటరీ మరియు న్యాయ వ్యవస్థలపై వ్యతిరేకమైన చర్యగా పరిగణించి, దానిపై కఠిన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాయి బాబ ఈ ఘటనను దేశంలోని సామాజిక పౌరుల పరిస్థితికి ప్రతికూలంగా భావిస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఆయన చెప్పినట్లుగా, "సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విధి నిర్వహణలో ఉండగా ఇలాంటి పాశవిక చర్యలు జరగడం ఏ విధమైన సమాజంలోనూ అనుమతించరాదు. ఒక న్యాయవాదిగా చదువుకున్న వ్యక్తి ఇలా ప్రవర్తించడం విస్మయాన్ని కలిగిస్తుంది" అని అన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా బిఆర్ఎస్ సిద్ధంగా ఉంది

- పెద్దమందడి మండల అధ్యక్షుడు వేణు యాదవ్

**పెద్దమందడి,అక్టోబర్8(తెలంగాణ ముచ్చట్లు):**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని పెద్దమందడి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వేణు యాదవ్ అన్నారు. మండలంలోని వెల్టూర్ గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వేణు యాదవ్ మాట్లాడుతూ..ఎన్నికలు ఎప్పుడు జరిగినా జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థాయిలో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గత దశాబ్దంలో మండలంలోని గ్రామాలు ఎన్నో అభివృద్ధి సాధించాయని ఆయన గుర్తుచేశారు. ఆ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలపరచాలని సూచించారు. మన గ్రామాల అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలి. వర్గ విభేదాలు పక్కనబెట్టి అందరం ఒక్కటిగా పనిచేయాలి అని వేణు యాదవ్ తెలిపారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్నందున కార్యకర్తలు గ్రామస్థాయిలో ఎన్నికల సన్నాహాలు ప్రారంభించాలని సూచించారు. స్థానిక నాయకుల అర్హత,రిజర్వేషన్ల ప్రకారం అందరికీ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్‌లో వరద సమస్యల పరిష్కారానికి చర్యలు

- హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండి అశోక్ రెడ్డి కి బొంతు శ్రీదేవి యాదవ్ ధన్యవాదాలు

**చర్లపల్లి, అక్టోబర్ 8 (తెలంగాణ ముచ్చట్లు)**



ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వరద నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం (2.0760) కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినందుకు హెచ్ఎండబ్ల్యూ
ఎస్ ఎండి అశోక్ రెడ్డి కి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.లక్ష్మీ నగర్, బి.యన్.రెడ్డి నగర్, చక్రిపురం, నేతాజీ నగర్, సోనియా గాంధీ నగర్, విద్య మారుతి కాలనీ, భరత్ నగర్, కుషాయిగూడ, నాగార్జున కాలనీ, హనుమాన్ కాలనీ, వెంకట్ రెడ్డి నగర్, చర్లపల్లి వంటి కాలనీలలో వెంటనే పనులు ప్రారంభించాలని ఎండి అశోక్ రెడ్డి జిఎం సంతోష్ కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇటీవలి భారీ వర్షాల వల్ల చర్లపల్లి పరిధిలోని మీనాక్షి నగర్, శుభోదయం నగర్, ఫుకత్ నగర్, కుషాయిగూడ, లక్ష్మీనరసింహ కాలనీ, కృష్ణరెడ్డి నగర్, డాక్టర్స్ కాలనీ, లోకమాత కాలనీ వంటి ప్రాంతాలు తీవ్ర ముంపుకు గురైన విషయాన్ని శ్రీదేవి యాదవ్ వివరించారు.దీనిపై స్పందించిన ఎండి అశోక్ రెడ్డి, ఈ కాలనీలకు కూడా ఇప్పటికే శాంక్షన్ చేసిన ప్రాజెక్టుల తో పాటు తక్షణమే పనులు ప్రారంభించాలని జిఎం సంతోష్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.వర్షాల కారణంగా పనులు ఆలస్యమవుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అధికారులు కోరారు.అదనంగా, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద శ్రీకృష్ణారెడ్డి నగర్ యుజిడీ పనుల కోసం రూ.25 లక్షలు మంజూరు చేయించడంలో ఆమె ప్రత్యేక పాత్ర వహించారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కుల అందజేత

**మల్లాపూర్, అక్టోబర్ 8 (తెలంగాణ ముచ్చట్లు)**



ఉప్పల్ మండల పరిధిలోని మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్‌లో బుధవారం రోజు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మొత్తం 224 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసానిచ్చే సంక్షేమ పథకాలు. పేదింటి అమ్మాయిల పెళ్లిళ్లలో ప్రభుత్వ సహాయం లభించడం ఎంతో సంతోషకరం. లబ్ధిదారులు చెక్కులను వెంటనే బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకోవాలి” అని సూచించారు.చిల్కానగర్ డివిజన్‌కు చెందిన 34 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్తో కలిసి చెక్కులను అందజేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్వో వాణి రెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి, జెన్ శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**మల్లాపూర్, అక్టోబర్ 8 (తెలంగాణ ముచ్చట్లు)**



ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్లో బుధవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దాదాపు 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన అన్నారు “ప్రజలకు మేలు చేసే పథకాలు ప్రారంభించినది బీఆర్ఎస్ ప్రభుత్వం. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు తులం బంగారం ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు” అని అన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ తహసీల్దార్ వాణి రెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాస్, శాంతి సాయి జెన్, గీత ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# ప్రతి ఆర్టీఐ దరఖాస్తుకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలి

- రవికుమార్ ఆర్టిఐ ఆక్టివిటీ ఫోరం జిల్లా అధ్యక్షులు

**మదనాపురం,అక్టోబర్8 (తెలంగాణ ముచ్చట్లు):** సమాచార హక్కు చట్టం కింద చేసుకున్న ప్రతి దరఖాస్తుకూ తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు రవికుమార్ తెలిపారు.ఆర్టీఐ వార్షికోత్సవాల సందర్భంగా.. వనపర్తి జిల్లా ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం-2005ను పకడ్బందీగా అమలు చేస్తున్న నేపథ్యంలో, అక్టోబర్ 12న జరగనున్న అవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల గణేష్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి మండలంలో సమాచారం కోసం రోజుకు 20-25 దరఖాస్తులు సమర్పిస్తున్నామని తెలిపారు.బుధవారం మదనాపురం మండల ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు ఆర్టీఐ దరఖాస్తులు అందజేసినట్లు వివరించారు. అక్టోబర్ 12 వరకు జిల్లాలోని అన్ని శాఖల కార్యాలయాలలో ప్రతిరోజూ ఇలాంటి దరఖాస్తులు చేయనున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఐ ఆక్టివిటీస్ కమిటీ సభ్యులు జి. రవికుమార్, మహబూబ్నగర్ జిల్లా కమిటీ సభ్యుడు మంగరాయి వెంకటేష్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు నిధులు మంజూరు

**చర్లపల్లి,అక్టోబర్ 8 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో సమావేశమయ్యారు.చర్లపల్లి డివిజన్‌లోని అనేక ప్రాంతాలకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ (యుజిడి) పనులు మంజూరు చేయడంలో ఇద్దరూ కీలక నిర్ణయం తీసుకున్నారు.మంజూరు చేసిన ప్రాంతాలు:కృష్ణ రెడ్డి నగర్, లక్ష్మి నర్సింహా నగర్, డాక్టర్స్ కాలనీ, లోక్ మాత కాలనీ, మీనాక్షి నగర్, లక్ష్మి నగర్, మారుతి కాలనీ, చక్రిపూరం, చిన్న చర్లపల్లి, మధుర నగర్, శుభోదయ నగర్, సోనియా గాంధీ నగర్ ఫేస్ 3, నాగార్జున నగర్, బి ఎన్ రెడ్డి నగర్, ఇంద్రా నగర్, మారుతి నగర్, విద్యా మారుతి నగర్ .ప్రధాన వివరాలు:ఎండీ అశోక్ రెడ్డి అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు.
మంజూరు చేసిన పనులు తక్షణమే ప్రారంభమయ్యాయి, స్థానిక నివాసస్తులు సౌకర్యాన్ని పొందనున్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి దేశ న్యాయవ్యవస్థపై దాడే

- జాతీయ మాల మహానాడు మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం



**మేడ్చల్, అక్టోబర్ 8 (తెలంగాణ ముచ్చట్లు):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజేఐ) జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని జాతీయ మాల మహానాడు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం తీవ్రంగా ఖండించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం అంటే దేశ న్యాయవ్యవస్థ, భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని ఆయన పేర్కొన్నారు.న్యాయవాద వృత్తిలో ఉన్న రాకేష్ కిషోర్ అనే వ్యక్తి సిజేఐ గవాయి పై షూతో దాడి చేయడానికి ప్రయత్నించడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇలాంటి చర్యలు దేశ ప్రజాస్వామ్య విలువలను, న్యాయ వ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నమని విమర్శించారు.ఈ సంఘటన దేశ దళితుల మనో భావాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన న్యాయవాదిపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠిన శిక్ష విధించాలని, న్యాయవృత్తి నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మతోన్మాదం పెరిగి కొంతమంది రౌడీలుగా, గుండాలుగా మారి చట్టాన్ని చేతిలోకి తీసుకుంటున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.
ఈ దాడి వెనుక ఉన్న కుట్రదారులను గుర్తించి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.
ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర న్యాయశాఖ మంత్రి, హోం మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని గుజ్జుక పరుశురాం డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో న్యాయమూర్తులకు రక్షణ లేకపోవడం ప్రభుత్వాల వైఫల్యమని పేర్కొన్నారు.దళితుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్పందించి, దళితుల మనో భావాలను కాపాడాలని జాతీయ మాల మహానాడు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం తెలిపారు.






# స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 8, తెలంగాణ ముచ్చట్లు;** స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ ఫీలింగ్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్ పి సి యల్ పెట్రోల్ బంకును బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడమే కాకుండా దీనిపై వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించే పోలీస్ పెట్రోల్ బంక్ కు మంచి గుర్తింపు వస్తుందని ఆకాంక్షించారు. వినియోగదారులు తప్పకుండా పోలీస్ పెట్రోల్ బంక్ ను సందర్శించి పోలీస్ సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విదంగా హెచ్ పి పే యాప్ ద్వారా నగదు చెల్లింపులు జరిపితే డిస్కౌంట్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు.
కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, నఫ్సాద్ .టి. ఎన్. (వరంగల్ టి .ఓ హెచ్పీసీఎల్ చీఫ్ రీజినల్ మేనేజర్) సమ్మయ్య. (సేల్స్ ఆఫీసర్) సంకేత్ (ఇంజనీరింగ్ ఆఫీసర్)బి. రాహుల్ (ఇంజనీరింగ్ ఆఫీసర్) సిఐ సాగర్,, అర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, నాగుల్ మీరా, కొణిజర్ల ఎస్సై సూరజ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి, అక్టోబర్ 8 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్‌లోని నవభారత్ స్కూల్ నుంచి డీఏవీ స్కూల్ వరకు రూ. 48 లక్షల వ్యయంతో, అలాగే వినాయక్ నగర్ రెండో వీధిలో రూ. 23 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో, కార్పొరేటర్ అనంతరం రేణుక నగర్‌లో జరుగుతున్న బాక్స్ డ్రైనేజీ పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భం లో కార్పొరేటర్‌తో కలిసి బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మంగేష్, సాయి సురేష్, గోపినాధ్, శంకర్, సాయిరాం, సంతోష్, జ్యోతిర్మయి, అలాగే కాంగ్రెస్ నేత పిట్టల శ్రీనివాస్ హాజరయ్యారు. ప్రభుత్వ అధికారులు ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, ఏఈ నవీన్ కుమార్, లక్ష్మి, సుశీల, శ్రీధర్ తదితరులు కూడా పాల్గొన్నారు.ఈ పనులు సమీప ప్రాంతాల రవాణా సౌలభ్యం పెరగడం, నీటి కాలువల సమస్యలు తగ్గించడం మరియు స్థానిక వాసుల జీవితాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర వహిస్తాయని అధికారులు తెలిపారు.





# హజరత్ ఖాజా గరీబ్ నమాజ్ దర్గాకు కృషి..

**దర్గా అభివృద్ధికి కార్పొరేటర్ భరోసా..**

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 8, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం నగరంలో ఖాజా గరీబ్ నమాజ్ దర్గా కు ఏళ్ళ చరిత్ర కలిగి ఉంది. ఈ దర్గాకు ఖమ్మం జిల్లా, వివిధ జిల్లాల నుంచి ఇక్కడికి ప్రతి శుక్రవారం భక్తులు వచ్చి తమ మొక్కులు కూడా చెల్లించుకుంటారు. హజరత్ ఖాజా గరీబ్ నమాజ్ దర్గా సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలి ఆవాజ్ కమిటీ అధ్యక్షులు యస్ కె. నాగుల్ మీరా తో జిల్లా నాయకులు యస్ కె బాబు కలిసి స్థానిక కార్పొరేటర్ నాదెండ్ల కోటేశ్వరరావు కు వినతి పత్రం అందించడం జరిగింది.. హజరత్ ఖాజా గరీబ్ నమాజ్ దర్గా అభివృద్ధికి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా కృషి చేస్తుందని స్థానిక కార్పొరేటర్ అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాదెండ్ల కోటేశ్వరరావు మాట్లాడారు. దర్గాను పర్యాటక ప్రాంతంగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు యస్. కె హుస్సేన్, యస్. కె ఖాసిం, రవికుమార్, యస్. కె రేష్మ,
బడే సాహెబ్, యస్. కె సాహెబ్ హుస్సేన్, యం డి.గౌస్, సుందర్ రావు, సలీం, మైబుని, ఖాదర్ బి, అనిఫా, సుల్తానా, రహీనా బి, పాషా, రఫియా, యస్. కె సుభాని, తదితరులు పాల్గొన్నారు...

## చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి ప్రజాస్వామ్యంపై దాడే

- అడ్వకేట్ సాదిక్ షేక్
- రాకేష్ కిషోర్‌ను హీరోలా చూపడం దేశ గౌరవానికి మచ్చ



**ఖమ్మం,అక్టోబర్8(తెలంగాణ ముచ్చట్లు):** భారత సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై షూ విసిరి దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ చర్యను ఖండిస్తూ,"సనాతన ధర్మం జోలికి వస్తే ఊరుకోదు" అంటూ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రజాస్వామ్య విలువలకు ముప్పని అడ్వకేట్ సాదిక్ షేక్ పేర్కొన్నారు. ఆయన సమ్మన్ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు....సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం అంటే రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్య వ్యవస్థలపై దాడి చేసినట్టేనని ఆయన అన్నారు. ఈ ఘటనను మతం, కులం, రాజకీయాలకు అతీతంగా ప్రతి పౌరుడు ఖండించాలని పిలుపునిచ్చారు.
కొంతమంది రాకేష్ కిషోర్‌ను సామాజిక మాధ్యమాల్లో హీరోగా చూపిస్తూ హిందూత్వ మతవాదానికి బలం చేకూరుస్తున్నారని విమర్శించారు. "ఇలాంటి ధోరణి మన దేశంలో దళితులు, ముస్లింలపై జరిగే హత్యలు, అత్యాచారాలు, హింసకు మద్దతుగా నిలుస్తోంది" అని సాదిక్ షేక్ పేర్కొన్నారు.
చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన రాకేష్ కిషోర్‌ను సస్పెండ్ చేసిన ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. పోలీసుల నుండి విడుదలైన తరువాత అతను మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తూ హీరోలా ప్రవర్తించడం దేశ గౌరవాన్ని దెబ్బతీసే చర్య అని, మీడియా కూడా ఇటువంటి వ్యక్తులను బహిష్కరించాలని ఆయన కోరారు.
"బాబ్రీ మసీదు తీర్పు నుంచి నేటి వక్ఫ్ చట్ట సవరణల వరకూ ముస్లిం మైనారిటీలు ఎల్లప్పుడూ న్యాయస్థానాలను గౌరవించాయి. ఇలాంటి దాడులు చేయడం వారి సంస్కృతి కాదు. భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని" కేంద్ర ప్రభుత్వాన్ని సాదిక్ షేక్ సమ్మన్ ఎన్జీవో తరఫున డిమాండ్ చేశారు.

## రఘునాథ్ పాలెం జడ్పిటిసి బరిలో మొహమ్మద్ రసూల్(రఫీ)



**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 8, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జడ్పిటిసి బరిలో గ్రామీణ వైద్యుడు మైనార్టీ నేత మహమ్మద్ రసూల్(రఫీ) బరిలో దిగేందుకు ఆసక్తి చూపుతున్నారు. రఘునాథపాలెం మండలాల గ్రామీణ వైద్యుడిగా పనిచేస్తూ మండలంలో పలు గ్రామాలలో పరిచయం కలిగి ఉండటంతో పాటు బిఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. రఘునాథపాలెం మండలంలో పలు సేవ కార్యక్రమాల సైతం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీలో టికెట్ రాకున్నా ఈసారి రఘునాథపాలెం మండలం జడ్పిటిసి బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. మహమ్మద్ రఫీ గతంలో ఖమ్మం ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. జడ్పిటిసిగా బిఆర్ఎస్ పార్టీ నుండి టిక్కెట్ ఆశిస్తుండగా అధిష్టానం టికెట్ కేటాయిస్తుందో లేదో వేచి చూడాలి మరి.

## పాత నేరస్తుడు జెకే. మహేష్ అరెస్టు రిమాండ్ కు తరలిపింపు

- ఇన్స్పెక్టర్ భానుప్రకాష్

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 8, తెలంగాణ ముచ్చట్లు:** చట్టవిరుద్ధమైన కార్యకలాపాలతో ప్రజలను భయభ్రంతులకు గురి చేస్తున్న రౌడీషీటర్ జెకే.మహేష్‌తో పాటు మరో నిండుతుడు రబ్బానీ ను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఖానాపూరం హావేలి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. నిందుతుడు మహేష్ గంజాయి, సరఫరా, దాడులు, దౌర్జన్యలు, బెదిరింపులు, హత్యాయత్నం, భూకబ్జాలకు పాల్పడుతూ... వరుస నేరాలతో ప్రజలను భయభ్రంతులకు గరిచేస్తున్న నేపథ్యంలో నిండుతుడి నేర ప్రవృతిని శాశ్వతంగా చెక్ పెట్టడానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో ఇటీవల గాంధీ జయంతి రోజున నగరంలోని శ్రీనగర్ ప్రాంతంలో ఇద్దరు రౌడీ షీటర్లు దాడులకు తెగపడిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. గతంలో మధ్యప్రదేశ్ లోని మోరిని జిల్లాలో నమోదు అయిన గంజాయి కేసులో నేరం రుజువు కావడంతో మహేష్ కు 10 సంవత్సరాల జైలుశిక్ష పడినట్లు తెలిపారు. మొత్తం 18 కేసుల్లో ఇల్లందు పోలీస్ స్టేషన్ లో (13 ) కేసులు, హైదరాబాద్ లోని కుకట్ పల్లి, ఉప్పల్, వనస్థలిపురం (03) కేసులు,ఖమ్మం ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ లో (01)కేసుతో పాటు మధ్యప్రదేశ్(01) వుందని అన్నారు.పలు కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్నాడని పేర్కొన్నారు..ప్రముఖులతో దిగిన ఫోటోలతో ఇంస్టాగ్రామ్ లో రిల్స్ చేస్తూ.. ప్రజలను భయభ్రంతులకు గురిచేస్తాడని తెలిపారు. నిందుతుల నుండి ఫోర్డ్ ఇండోవర్ కారు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.





# విశ్రాంత పోలీసు అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం...

- **పెండింగ్లో ఉన్న పదవీ విరమణ ప్రయోజనాలకై దశల వారి పోరాటానికి సన్నద్ధం....**

**ఖమ్మం బ్యూరో,అక్టోబర్ 8, తెలంగాణ ముచ్చట్లు:**

బుధవారం ఖమ్మం సిటీలోని కవి రాజనగర్ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలోని వేడుకల మందిరంలో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి రుద్ర. వెంకటనారాయణల ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంలో విశ్రాంత ఎస్సై మరియు వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, విశ్రాంత అదనపు ఎస్పీలు ఎస్ వి ప్రతాపరెడ్డి, బిల్లా అశోక్ కుమార్, ఆర్ సాయి బాబా విశ్రాంత డిఎస్పీలు కే నర్సయ్య, ఈశ్వరయ్య, ఆకుల వెంకయ్య మరియు విశ్రాంత సిఐలు, ఎస్సైలు మాట్లాడుతూ పదవీ విరమణ చేసి రెండు సంవత్సరములు కావస్తున్నా పెన్షన్ తప్ప,

ఇతర రిటైర్మెంట్ ప్రయోజనాలను ప్రభుత్వం పెండింగ్లో ఉంచినందున విశ్రాంత పోలీసు కుటుంబాలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కొందరు చనిపోయారని, ప్రజారక్షణలో 40 సంవత్సరాల పైన సర్వీస్ కాలము పూర్తిచేసి ప్రాణాలను ఒడ్డి తీవ్రవాదాన్ని ఉగ్రవాదాన్ని రాష్ట్రంలో లేకుండా చేసిన తమను ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని, ప్రభుత్వం కళ్ళు తెరిపించడానికి దశల వారిగా ధర్నా, రిలే నిరాహార దీక్షలు మరియు వృద్ధాప్యాన్ని లెక్కచేయకుండా నిరాహార దీక్షల వంటి ఉద్యమాలు నిర్వహించాలని, జిల్లాకు ముగ్గురు ముఖ్యమైన మంత్రులు క్యాబినెట్లో ఉన్నా వారికి ప్రయోజనం చేకూరడంలేదని అన్నారు. అనంతరం 80 సంవత్సరములు పూర్తి చేసుకున్న విశ్రాంత పోలీసు అధికారులు కే. దక్షిణామూర్తి, పి. కృష్ణమూర్తి, ఎండి రిసాలుద్దీన్, ఎస్ కేశవులు, గులాం మొయినుద్దీన్, ఆర్ వెంకటేశ్వర్లు, సయ్యద్ షబ్బీర్ అలీ, ఎస్ కృష్ణ, కే నరసయ్య, ఎండి యూసుఫ్ మియా, ఈ.కృష్ణమూర్తి, యం. వెంకట్రావు, కే ప్రభాకర్, జమీల్ పాషా, నరసరాజు, రవీందర్ రెడ్డి,ఎస్కే జానీ మియాలకు ఘనంగా సన్మానం చేసి వారి సుదీర్ఘ జీవిత ప్రయాణాన్ని కొనియాడినారు. సంఘం బలోపేతానికి విశ్రాంత

ఏఎస్ఐ శీలం పిచ్చిరెడ్డి 50వేలరూపాయల నగదు విరాళంగా అందజేశారు. విశ్రాంత పోలీస్ అధికారుల ఆరోగ్య పరిరక్షణలో ఉచిత సేవలు అందిస్తున్న స్తంభాద్రి హాస్పిటల్ వైద్యులకు మరియు ఇతర వైద్యులకు సంఘం కృతజ్ఞతలు తెలిపినది. కార్యక్రమానికి ముందు శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరము విక్రమ్ సింగ్ నాయకత్వంలో జరిపి సభ్యులందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక సభ్యులు కే సోమయ్య,

ఎస్ సంజీవరావు, బి నాగేశ్వరరావు, జయకర్ బాబు, సిహెచ్ రంగారావు గులాం దస్తగిరి,బి చంద్రశేఖర రావు, ఎస్ కే సిద్దయ్య, కె వెంకటేశ్వర్ రెడ్డి, బి హరి సింగ్, కె దావీదులు పాల్గొన్నారు.





# పోలీస్ ,రెవెన్యూ అధికారుల వలలో చిక్కిన రేషన్ బియ్యం తరలింపు దారులు..

**ఖమ్మం బ్యూరో,అక్టోబర్ 8, తెలంగాణ ముచ్చట్లు;**

వైరా పట్టణం లో రేషన్ బియ్యం అక్రమ తరలింపు దారులను రెవెన్యూ ,పోలీస్ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. మున్సిపాలిటీ 6 వవార్డులో రేషన్ బియ్యం సేకరించి ఆటోలో తరలిస్తున్న రేచర్ల వెంకటేశ్వర్లు ను రెడ్ హ్యాండెడ్ గా తాను అద్దెకు ఇంటి ముందే పట్టుకున్నారు. గిర్ధావర్ రఘు రెవెన్యూ సిబ్బంది జాని సమాచారం అందుకున్న వెంటనే వచ్చి మూడు క్వింటాల బియ్యం పట్టుకున్నారు. మరో సంఘటన లో ట్రైనింగ్ ఎస్ ఐ పవన్ మోపెడ్ పై అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నారు. బియ్యాన్ని, బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# మాజీ వార్డు మెంబర్ అనసూయ పార్థివదేహానికి నివాళులు అర్పించిన మునిగెల రాజు

- **బాధిత కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సహాయం అందజేత**

**ధర్మసాగర్,అక్టోబర్8(తెలంగాణ ముచ్చట్లు):**

ధర్మసాగర్ మండలంలోని మల్లక్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు బైరపాక అనసూయ అనారోగ్యంతో మరణించగా,విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,మల్లక్‌పల్లి మాజీ సర్పంచ్ మునిగెల రాజు ముదిరాజ్ బుధవారం వారి నివాసానికి వెళ్లి అనసూయ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన,అనసూయ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబంతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ,ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా తన వంతుగా రూ.5,000 ల ఆర్థిక సహాయం అందించారు. మానవత్వాన్ని ప్రతిబింబించే ఈ చర్య స్థానికుల ప్రశంసలు పొందింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచులు దాసరి సుధాకర్, బైరపాక సామెల్, మాజీ చెక్‌పవర్ శాగంటి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఓదెల సంపత్, దర్శనాల నవీన్, కానూరి రాజు, తాటికాయల యాదమ్మ, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు తాటికాయల కొమురయ్య, బైరపాక కనుకస్వామి, దర్శనాల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఫిజిక్స్ నోబెల్ విజేతలు మా వాళ్లే.. గర్వంగా ఉంది

- **2025 భౌతికశాస్త్ర నోబెల్ గెలుచుకున్న ముగ్గురు శాస్త్రవేత్తలు**
- **జాన్ మార్టినిస్, మైఖేల్ డేవొరే, జాన్ క్లార్క్‌లకు పురస్కారం**
- **క్వాంటం మెకానిక్స్‌లో కీలక ఆవిష్కరణలకు గాను ఈ గౌరవం**
- **విజేతలను అభినందించిన గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్**

2025 సంవత్సరానికి గాను భౌతికశాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతిని గెలుచుకున్న శాస్త్రవేత్తలు జాన్ మార్టినిస్, మైఖేల్ డేవొరే, జాన్ క్లార్క్‌లను గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అభినందించారు. ఈ విజేతల్లో ఇద్దరు గూగుల్‌కు చెందిన క్వాంటం ఏఐ ల్యాబ్‌తో కలిసి పనిచేసిన వారని ఆయన గుర్తు చేసుకున్నారు. క్వాంటం మెకానిక్స్ రంగంలో వారు చేసిన అద్భుతమైన ఆవిష్కరణలకు ఈ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "మైఖేల్ డేవొరే, జాన్ మార్టినిస్, జాన్ క్లార్క్‌లకు నోబెల్ బహుమతి గెలుచుకున్నందుకు అభినందనలు. మైఖేల్ మా క్వాంటం ఏఐ ల్యాబ్‌లో చీఫ్ సైంటిస్ట్ ఆఫ్ హార్డ్‌వేర్ కాగా, జాన్ మార్టినిస్ చాలా ఏళ్లు హార్డ్‌వేర్ టీమ్‌కు నాయకత్వం వహించారు" అని పిచాయ్ తన పోస్టులో పేర్కొన్నారు. 1980వ దశకంలోనే వీరు క్వాంటం మెకానిక్స్‌లో ప్రాథమిక పరిశోధనలకు పునాదులు వేశారని ఆయన ప్రశంసించారు. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో స్థూల క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్‌ను కనుగొన్నందుకు గాను రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతిని ప్రకటించింది. 198485 మధ్య కాలంలో వీరు సూపర్ కండక్టర్లతో కూడిన ఒక ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌పై కీలక ప్రయోగాలు చేశారు. తాను ఇటీవలే శాంటా బార్బరాలోని గూగుల్ క్వాంటం ల్యాబ్‌ను సందర్శించానని, అక్కడ జరుగుతున్న పురోగతిని చూసి ఆశ్చర్యపోయానని పిచాయ్ తెలిపారు. గూగుల్ సంస్థలో ఇప్పటివరకు ఐదుగురు నోబెల్ బహుమతి గ్రహీతలు ఉండటం గర్వంగా ఉందని, కేవలం రెండేళ్లలోనే మూడు నోబెల్ బహుమతులు తమ సంస్థతో సంబంధం ఉన్న వారికి రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

ప్రస్తుతం మైఖేల్ డేవొరే గూగుల్ క్వాంటం ఏఐ ల్యాబ్‌లో చీఫ్ సైంటిస్ట్‌గా పనిచేస్తుండగా, యేల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా కూడా ఉన్నారు. జాన్ మార్టినిస్ 2020లో గూగుల్ నుంచి వైదొలగి, 2022లో సొంతంగా క్వాంటం కంప్యూటింగ్ స్టార్టప్‌ను ప్రారంభించారు.








# స్విస్ బ్యాంకుల్లో పెరిగిన భారత నిధులు

- **2024 నాటికి రూ.37,600 కోట్లు**
- **2023తో పోలిస్తే ఇది మూడిరతలు...**

స్విస్ బ్యాంకుల్లో మన దేశ నిధులు పెరుగుతున్నాయి. గత ఏడాది చివరికి ఇవి 350 కోట్ల స్విస్ ఫ్రాంక్‌స్‌కు (సుమారు రూ.37,600 కోట్లు) చేరాయి. 2023తో పోలిస్తే ఇది మూడిరతలు ఎక్కువ. అయిన మన దేశ ఘరానా పెద్దలు స్విస్ బ్యాంకుల్లో భద్రంగా దాచుకున్న సొమ్ములను ఇందులో కలప లేదు. అది ఎంత మొత్తం ఉంటుందనే విషయాన్నీ స్విట్జర్లాండ్ కేంద్ర బ్యాంక్ అయిన స్విస్ నేషనల్ బ్యాంక్ వెల్లడిరచలేదు. అలాగే ఎన్‌ఆర్‌ఐలు, ఇతరులు ఇంకో దేశం నుంచి జమ చేసిన మొత్తాన్ని కూడా ఇందులో కలపలేదు. మన దేశానికి చెందిన ఆర్థిక సంస్థలు, కంపెనీలు తమ స్థానిక శాఖల ద్వారా జమ చేసిన మొత్తాన్ని మాత్రమే ప్రస్తుతానికి స్విస్ బ్యాంక్ వెల్లడిరచింది. ప్రసు‌త్తం ఉన్న రూ.37,600 కోట్లలో దాదాపు పదో వంతు (సుమారు రూ.3,675 కోట్లు) భారత కంపెనీల ఖాతాదారుల ఖాతాల్లో ఉంది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 11 శాతం ఎక్కువ.

# వెండికి తగ్గిన డిమాండ్

గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన వెండి ఎట్టకేలకు శాంతించింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో వెండి ఏకంగా రూ.1,000 తగ్గి రూ.1,07,200కి దిగొచ్చింది. ఈవారంలో వెండి ధర చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1,08,200 పలికిన విషయం తెలిసిందే. రికార్డు స్థాయికి దూసుకుపోవడంతో వెండిని కొనుగోలు చేయడానికి సామాన్యులు జంకుతున్నారు. వెండితోపాటు బంగారం ధరలు కూడా దిగొచ్చాయి. బంగారం ధర రూ.150 తగ్గి రూ.1,00,560గా నమోదైంది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.99,800కి తగ్గింది. వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ అమెరికా ఫెడరల్ రిజర్వు తీసుకున్న నిర్ణయంతో అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయని విశ్లేషకులు చెపుతున్నారు.




# రష్యా-భారత్ మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయ : జెమీసన్ గ్రీర్

- **రష్యా చమురు భారత ఆర్థిక వ్యవస్థకు ఎప్పుడూ ఆధారం కాదు..**
- **అందుకే ట్రంప్ అధిక టారిఫ్ విధించారు:**
- **గ్రీర్ సలహాదారు**

రష్యా నుంచి కొనుగోలు చేసే చమురు భారత ఆర్థిక వ్యవస్థకు ఎప్పటికీ మూలస్తంభం కాబోదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనమిక్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ, రష్యాభారత్ మధ్య బలమైన సంబంధాలు ఉన్నప్పటికీ, గతంలో ఎన్నడూ లేని విధంగా మాస్కో నుంచి పెద్ద ఎత్తున చమురు కొనుగోలు చేస్తోందని తెలిపారు.

రష్యా రాయితీ ధరకు చమురును విక్రయిస్తుండటంతో గత రెండు, మూడు సంవత్సరాలుగా భారత్ అధికంగా కొనుగోలు చేస్తోందని ఆయన అన్నారు. అయితే, ఢల్లీి ఈ చమురును కేవలం దేశీయ అవసరాల కోసం మాత్రమే కాకుండా, శుద్ధి చేసి ఇతర దేశాలకు విక్రయిస్తోందని పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లు ఒక్కటే భారత్‌కు బలమైన ఆర్థిక ఆధారమని భావించలేమని, అందుకే ఇతర దేశాల నుంచి కూడా కొనుగోలు చేయాలని సూచిస్తున్నామని తెలిపారు. తమ ఉద్దేశాన్ని భారత్ అర్థం చేసుకోవాలని జెమీసన్ గ్రీర్ అన్నారు. ఈ విషయంలో భారత్ వైవిధ్యభరితమైన చర్యలు ప్రారంభించిందని ఆయన వ్యాఖ్యానించారు. భారత్ సార్వభౌమ దేశమని, సొంత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కలిగి ఉందని ఆయన అన్నారు. ఏ దేశంతో సంబంధాలు కొనసాగించాలి, ఏ దేశంతో తెంచుకోవాలో తాము చెప్పదలుచుకోలేదని, ఈ విషయంలో అమెరికా ఎవరినీ శాసించదని స్పష్టం చేశారు. భారత్‌పై ట్రంప్ విధించిన అధిక సుంకాలపై కూడా జెమీసన్ గ్రీర్ స్పందించారు. అమెరికాతో వాణిజ్యం వల్ల భారత్‌కు 40 బిలియన్ డాలర్లకు పైగా మిగులు ఉంటోందని తెలిపారు. తాము భారత్‌కు విక్రయించే దానికంటే, భారత్ తమకు విక్రయించే ఉత్పత్తులే ఎక్కువగా ఉన్నాయని అన్నారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై యుద్ధానికి పుతిన్‌కు న్యూఢల్లీ నిధులు అందిస్తున్నట్లు అవుతోందని అభిప్రాయపడ్డారు. మాస్కోపై ఒత్తిడి తెచ్చేందుకు భారత్‌పై ఈ స్థాయిలో సుంకాలు విధించాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రకృతిని, స్త్రీని పరిరక్షించుకుందాం



ప్రతి అంశానికి భిన్న పార్శ్వాలు ఉన్నట్లు సమాజంలోని స్త్రీ పురుష సంబంధాలు, మానవీయ కోణం, అసమానతలు, అంతరాలు,వివక్షత, తోటి మనిషిని సాటి మనిషిగా చూడకుండా వెలివేయడం, లొంగదీసుకోవడం వంటి అంశాలకు భిన్నమైన కారణాలు ఉన్నట్లు ఒక్కొక్కసారి రెండు వైపులా కూడా కారణాలు ఉన్న కారణంగానే సమస్య ఉత్పన్నం కావడమే కాదు ప్రళయం సృష్టించబడుతున్నట్లు విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. అయితే శాస్త్రీయంగా ఆలోచించినప్పుడు, కార్య కారణ సంబంధం రీత్యా పరిశీలించినప్పుడు, సమ యోచితంగా గమనించి చినప్పుడు స్పష్టత మనకు కనబడుతుంది. పునాదిని మూలాన్ని గ్రహించకుండా పైపైన నిర్ణయం తీసుకున్నప్పుడు మాత్రమే తప్పటడుగులు వేసే అవకాశం ఉంటుంది .అయితే ఆయా వర్గాలు ఈ వ్యవస్థ కోసం చేసిన కృషి సేవ పట్టుదలతో రాణించిన తీరును కూడా గమనించవలసిన అవసరం ఉంటుంది. ఆ కోణంలో ఆలోచించినప్పుడు పురుషులతో పాటు స్త్రీలు కూడా కొన్ని సందర్భాలలో కొంత అదనంగా సేవ చేసినట్లు వ్యవస్థ కోసం పనిచేసినట్లు నిర్బంధాలు అణచివేతను మోసినట్లు అయినా భూదేవికి ఉన్నంత ఓర్పుతో వ్యవహరించినట్లుగా మనం గమనించవలసిన అవసరం ఉంటుంది .ప్రతి అంశాన్ని కూడా స్పష్టంగా పేర్కొనడం ద్వారా మాత్రమే వాస్తవాన్ని పసిగట్టడానికి అవకాశం ఉంటుంది. పైపైన ఆలోచిస్తే, వన్ సైడ్ విచారిస్తే, స్వార్థపూరితంగా లొంగిపోతే, తప్పులు ఒప్పులుగా ఒప్పులు తప్పులు గా మారే ప్రమాదం ఉంటుంది. కొన్ని అనుభవాలు, సంఘటనలు, ఉదంతాల ఆధారంగా స్త్రీల పురుషుల యొక్క వ్యక్తిత్వాన్ని నిర్ణయించడం జరుగుతున్నది. కానీ అందుకు గల కారణాలు పూర్వ నేపథ్యాన్ని కూడా అర్థం చేసుకోవాల్సినటువంటి అవసరం ఉంటుంది. కథా రచయితలు, వ్యాసకర్తలు, నవలా రచయితలు తమ రచనలలో సమాజము లోని కొన్ని లోపాలను ఎత్తి చూపడంతో పాటు ఆ తప్పిదాలు జరగకుండా ఉండాలని అంతిమంగా ప్రజలు స్నేహ సౌహార్ద్ర సౌభ్రాతృత్వముతో మన గలిగినప్పుడే సమాజం ప్రశాంతంగా కొనసాగుతుందని అంతిమ లక్ష్యం శాంతియే నని చేసిన సూచన అందరం గుర్తించవలసిన అవసరం ఉన్నది. భూమిని, భూసారాన్ని, భూగర్భ జలాలను మానవుడు విచ్చలవిడిగా వాడుకుంటూ ప్రకృతికి ద్రోహం చేస్తున్నాడు. వన్యప్రాణులను పశుపక్షాదులను సమతూకంగా ఉంచవలసిన బదులు తన స్వార్థానికి వాడుకొని స్వప్రయోజనాలకు పాల్పడుతున్న మనిషి ఎంతసేపు తన స్వార్థానికి మాత్రమే ఒడిగట్టడం అభ్యంతరకరం. అనేక పోషకాలు, ఖ నిజలవనాలతో పోషక విలువలు కలిగి పంటలు భారీగా పండడానికి దోహదం చేస్తున్నటువంటి భూములు కృత్రిమ ఎరువులు రసాయన పురుగు మందులు ఇతర ప్రకృతికి హాని చేసే విష పదార్థాల యొక్క వినియోగం కారణంగా భూగర్భ జలాలు ఎండిపోవడంతో పాటు సముద్రాలు నదులు నీటి వనరుల లోని జలచరాలన్నీ కూడా మృత్యువాత పడడాన్ని మనం గమనించవచ్చు. ఇదంతా మనిషి తన స్వప్రయోజనం కోసం తెలిసి ప్రకృతికి చేస్తున్న ద్రోహం. తన వినియోగంలో భాగంగా కర్బన పదార్థాలను గాలిలో మండిరచడం ద్వారా విషపూరితమైనటువంటి వాయువులు ఉత్పన్నమై వాతావరణం మరింత వేడెక్కడానికి తద్వారా అతి వేడి మీ కారణంగా వృద్ధులు మృత్యువాత పడడాన్ని మనం గమనించవచ్చు. అంతేకాదు విపరీతమైన వేడిమి కారణంగా నది జలాల ప్రవాహాలు వేగం పెరిగి నదులు ఉప్పొంగడం, నీ టి మట్టాలు పెరగడం, సముద్రాలు ఉప్పొంగడం వంటి దురవస్త దాపురిస్తున్నది. ఈ అన్ని పరిణామాలకు కూడా మానవ తప్పుడు దో రనులే ప్రధాన కారణం.అలాగే మానవ సమాజాన్ని భ్రష్టు పట్టించకుండా సజావుగా సాగించడానికి తోడ్పడుతున్నటువంటి స్త్రీ పురుష వ్యవస్థలో స్త్రీలను బలి పశువులను చేయడం ఇటీవలి కాలంలో కొంతమంది పైన ఆకృత్యాలు అత్యాచారాలతో పాటు అమానవీయ పరిస్థితుల్లో దాడులకు పాల్పడిన విషయాన్ని గమనించినప్పుడు మగ జాతి తమ తప్పుడు విధానాలకు క్షమాపణ చెప్పాలి. తలవంచి సాదరంగా స్త్రీ జాతిని గౌరవించాల్సిన అవసరం కూడా ఉన్నది. కొద్దిమంది తప్పుడు విధానాలకు మొత్తం మానవ జాతినే బలి పశువులుగా మార్చడం అవివేకం కూడా. చర్చించుకుని సంప్రదించుకోవడం ద్వారా తమ లొసుగులు, లోపాలు ,వాస్తవాలను సమీకరించుకొని ప్రస్తావించుకుంటే ఎవరికి అభ్యంతరం లేదు.కానీ ఇటీవలి కాలంలో స్త్రీలపై జరిగిన అనేక అత్యాచారాలు అమానవీయ పరిస్థితుల్లో కొనసాగితే వాటి పేరున ప్రత్యేకంగా చట్టాల రూపకల్పన జరిగినాయి అంటే మగ జాతి అహంకారాన్ని మూర?త్వాన్ని ఖండిరచవలసిన అవసరం ఎంతగానో ఉన్నది.

ప్రకృతిని స్త్రీని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత మనిషి మనుగడకు ఏ రకంగా ప్రకృతి దోహదం చేస్తుందో సమాజం మనగడకు ఆధార భూతమైనటువంటి స్థాయిలో స్త్రీ నిలబడినది అంటే అతిషయోక్తి కాదు. వ్యక్తిగతమైనటువంటి తప్పులు నేరాలు కారణంగా ఒక జాతిని నిందించడానికి వీలు లేదని కొంతమంది ఇటీవల అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన నేపథ్యంలో మన అభిప్రాయాలను మార్చుకోవాల్సిన అవసరం కూడా ఉన్నది. ప్రకృతిని రక్షించుకుందాం..... ప్రకృతిలోని వనరులను భావితరాలకు అందించవలసిన బాధ్యత మనపై ఉంది కనుక అవి దుర్వినియోగం కాకుండా చూసుకోవడం కూడా అవసరం. సమాజ మనుగడకు, అభివృద్ధికి ప్రధాన భూమిక పోషిస్తున్న స్త్రీ జాతిని కూడా పదిల పరచుకోవడం,పరిరక్షించుకోవడం మన అందరి యొక్క కర్తవ్యం. అదే క్రమంలో మానవీయ కోణంలో ఆలోచించడం ద్వారా తోటి మనిషిని సాటి మనిషిగా చూడగలిగే సంస్కారాన్ని సమాజం నిండా వ్యాపింప చేయగలిగితే, ఆటుపోట్లను కాదని, అసహనాన్ని వదలి, సహన సంస్కృతిని పెంపొందించుకోగలిగితే మానవుడే మహనీయుడు అన్న చందంగా మనిషి జన్మ సార్థకం అవుతుంది. అ మానవీయ ఆలోచనలు, ఆకృత్యాలకు అడ్డుకట్ట వేయడం ద్వారా మన లోపాలను పొరపాట్లను సవరించుకోవడం ద్వారా మనిషిని మనిషిగా చూడగలిగే మహోన్నత శక్తిని ఇనుమడిరప చేద్దాం. మన ఆలోచనలు, ఆకాంక్షలు, ఆచరణ సాధ్యమైనటువంటి జీవన విధానంలోనే మానవతా ధోరణి నిబిడీ క్రితమై ఉన్నది అని తెలుసుకుంటే అంతా సవ్యంగానే సాగిపోతుంది.

ఇండియన్ మార్కెట్లోకి

# వివో వై400 ప్రో 5జీ




ఇండియన్ మార్కెట్లోకి వివో వై400 ప్రో 5జీ చైనాకి చెందిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన వివో తన వై సిరీస్‌లో సరికొత్త మోడల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నది. మిడ్ రేంజ్ 5జీ స్మార్ట్ ఫోన్ అయిన వివో వై400 ప్రో భారతీ మార్కెట్‌లో విడుదల చేయనుంది.

చైనాకి చెందిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన వివో తన వై సిరీస్‌లో సరికొత్త మోడల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నది. మిడ్ రేంజ్ 5జీ స్మార్ట్ ఫోన్ అయిన వివో వై400 ప్రోని శుక్రవారం భారతీ మార్కెట్‌లో విడుదల చేయనుంది. ఆంద్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టంతో పనిచేసే ఈ ఫోన్ గతేడాది విడుదలైన వివో వై300 ప్రో స్మార్ట్ ఫోన్‌కు అడ్వాన్స్‌డ్ వర్షన్. 6.77 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ స్మార్ట్ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ప్రాసెసర్, ఆంగ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టం, 50 మెగాపిక్సెల్ కెమెరా, 90 వాట్ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్, 5500 ఎంఏహెచ్ బ్యాటరీతో అందుబాటులోకి రానుంది. దీని ధర విషయానికి వస్తే బేస్ వేరియంట్ అయిన 8 జీబీ ర్యామ్‌ం128 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ ధర రూ.25,000 లుగా ఉండే అవకాశం ఉంది. ఇదే రేంజ్‌లో ఉన్న వన్‌ప్లస్ నార్డ్ సీఈ4, నథింగ్ ఫోన్ 3ఎ, మోటరోలా ఎడ్జ్ 60కి పోటీగా నిలువనుంది. ఫెస్టివల్ గోల్డ్, ఫ్రీ స్టైల్ వైట్, నెబులా పర్పుల్ కలర్ వేరియంట్లలో ఈ ఫోన్ లభిస్తుంది.

**స్పెసిఫికేషన్స్..**

**డిస్‌ప్లే: 6.77 ఇంచ్, 120హెచ్‌జడ్ రిఫ్రెష్ రేటు, 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్**
**ప్రాసెసర్: మీడియాటెక్ డైమెన్సిటీ 7300**
**ర్యామ్: 8జీబీ వరకు**
**స్టోరేజీ: 256జీబీ వరకు**
**కెమెరా: 50 ఎంపీ డ్యూయల్ రియర్ కెమెరా (882), 32 ఫ్రంట్ కెమెరా**
**బ్యాటరీ: 5500 ఎంఏహెచ్, 90 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్**
**ఆపరేటింగ్ సిస్టమ్: ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ 15**
**ఇతర ఫీచర్లు: 3డీ కర్వ్‌డ్ డిస్‌ప్లే, ఆప్టికల్ ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 5జీ నెట్‌వర్క్ సపోర్ట్, ఐప 65 డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్**
**యూఎస్బీ టైప్ సీ పోర్ట్**

# ఫాస్టాగ్ వార్షిక పాస్.. పొందడం ఎలా?

జాతీయ రహదారులపై తరచుగా ప్రయాణించే ప్రైవేటు వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. వచ్చే ఆగస్టు 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక టోప్ పాస్‌లను అందించనుంది. ఈ పాస్ వాణిజ్య వాహనాలకు వర్తించదు. దీని నిబంధనలు ఏంటో తెలుసుకుందాం..




వాహనదారులకు శుభవార్త.. ఫాస్టాగ్ వార్షిక పాస్.. పొందడం ఎలా? వార్షిక టోల్ పాస్‌తో ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులపై ప్రయాణించడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది సమయం, డబ్బు రెండిరటినీ ఆదా చేస్తుంది. కొత్త వ్యవస్థ ఆగస్టు 15 నుండి ప్రారంభమవుతుంది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కూడా తన నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వార్షిక టోల్ పాస్‌తో 200 ట్రిప్పుల వరకు మాత్రమే మినహాయింపు అందుబాటులో ఉంటుంది. దీనిపై అపరిమిత ప్రయాణానికి వర్తించదు. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఎక్స్‌లో చేసిన ప్రకటన ప్రకారం.. రూ. 3,000 పాస్ ఒక సంవత్సరం లేదా గరిష్టంగా 200 ట్రిప్పుల వరకు చెల్లుబాటు అవుతుంది. మరి డ్రైవర్ 210వ ట్రిప్ చేస్తే అతను టోల్ చెల్లించాల్సి ఉంటుందా లేదా మరేదైనా ఎంపిక ఉంటుందా? తెలుసుకుందాం. నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం.. వార్షిక టోప్ పాస్ ధర రూ. 3,000. ఒక సంవత్సరం చెల్లుబాటు లేదా 200 ట్రిప్పుల పరిమితితో ఉంటుంది. ఈ పథకం నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో వర్తిస్తుంది. అయితే, దేశంలో కొత్త వ్యవస్థ వర్తించని అనేక ఎక్స్‌ప్రెస్‌వేలు, రాష్ట్ర రహదారులు ఉన్నాయి. డ్రైవర్లు దీనిని గుర్తుంచుకోవాలి.


నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం.. ఈ పాస్ ఒక సంవత్సరం లేదా 200 ట్రిప్పులకు చెల్లుతుంది. ఎవరైనా హైవే గుండా రోజూ వెళ్లి నాలుగు నెలల్లో 200 ట్రిప్పులు పూర్తి చేస్తే వారు మళ్ళీ వార్షిక టోప్ పాస్ తీసుకోవలసి ఉంటుంది. ఈ విధంగా ఒక సంవత్సరంలో మూడు వార్షిక పాస్‌లను తీసుకోవచ్చు. దీనిపై ఎటువంటి పరిమితి లేదు. ఒక డ్రైవర్ తనకు కావలసినన్ని ఏటీపీలను తీసుకోవచ్చు.

# వృద్ధులను ఆదుకోండి



ఎముకల గూళ్ళతో అస్తిపంజరాలుగా మారిన అభాగ్యులైన నీ తల్లిదండ్రులను, అంటే ముట్టనట్లు వ్యవహరించి మనిషికో నీతిని వల్లించి, అవమానాలతో ఈసడిరచి, మనిషిగానే లెక్కించకూడదనే మయోపాయంలో కసిధీర కర్కషత్వాన్ని ప్రదర్శించి, చులకన చేసి మీ అత్త(తల్లి తండ్రి) మామలను భార్యాభర్తలుగా మీరు ఇద్దరు మానవత్వాన్ని మరిచి తెగించి కుటుంబానికి ద్రోహం చేస్తున్న సంగతి ఎవరికీ తెలియదనుకుంటున్నా రా? అయితే మీ నోటికి భయపడి కొందరు, గుండాయిజం రౌడీయిజానికి తలవంచి మరొకరు, ఆత్మగౌరవం ఎక్కడ దెబ్బతింటుందోనని మర్యాదతో మరికొందరు, మీ దురుసుతనాన్ని ప్రశ్నించకుండా తాత్కాలికంగా ఉంటున్నారు కాబోలు కానీ సరైన సమయంలో సరైన నిర్ణయం చట్టాలు తీసుకున్నట్టుగా వృద్ధుల పరిరక్షణ చట్టంతో పాటు సమాజం కూడా మీ వెంటపడుతుంది జాగ్రత్త! ఇది ఒక కుటుంబానికి మాత్రమే సంబంధించిన అంశం కాదు లక్షలాది కుటుంబాలలో ఎగబడి తెగబడి బూతు మాటలతో ఈసడి పులతో వెలివేతతో కత్తి కోత నరకం చూపిస్తున్న కొడుకులు కోడండ్ల యొక్క దుర్మార్గపు చేష్టలకు పరాకాష్టగా ఈ దుర్నీతిని సమాజం ఒక్కసారి పరిశీలించాలి. తల్లిదండ్రులను ఏడిపించడమే నీకు ఇష్టమా? అత్తమామలను అవమానించడమే నీకు నైజమా? అని సమాజంలోని భిన్న వర్గాలు ఎదురైన ప్రతి చోట ప్రశ్నించవలసిన అవసరం చాలా ఉన్నది. కొందరి నోటికి భయపడి,మరికొందరి దురుసుతనానికి దిగాలు పడి, మాట్లాడడానికి ధైర్యం చాలక మిన్నకుంటున్నారు కాబోలు! కానీ నలుగురు కూడిన చోట న్యాయం ఉంటుంది అన్నట్లు పదిమంది కలిసిన చోట పరిష్కారం దొరుకుతుంది. న్యాయవ్యవస్థ నడిచి వస్తుంది, అన్యాయం పైన తిరుగుబాటు చేయడానికి చట్టాల పరిజ్ఞానం మాత్రమే అవసరం లేదు ప్రజల వ్యవహారిక జ్ఞానం చాలా సరిపోతుంది. ఇల్లు వాకిలి పిల్లలు సంసారము ఆదాయము సంపద అన్ని ఉన్న మనసు లేని కారణంగా వృద్ధులను అనాథాశ్రమంలో పడవేసి అటువైపు కన్నెత్తి చూడకుండా ఉంటున్న దుర్మార్గు ల్లారా! రాబోయేది మీ వంతే నని తెలుసుకుంటే మంచిది. కనీసం 20 సంవత్సరాల పాటు కనిపించిన తల్లిదండ్రుల కడుపుకోత ఎంత గొప్పదో ఒక్కసారి ఆలోచించకపోతి వా? నీ భార్యకేం తెలుసు నడ మంత్రపు సిరి లాగా మధ్యలో వచ్చేసి మౌనంగా ఉండి దురుసుగా మాట్లాడి తనదేదో కోల్పోయినట్లు తనదంతా దానం చేసినట్టు అత్తమామల పైన అక్కసు వెళ్ళగక్కుతుంటే భర్త అయిన నీవు నీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించకుండా ఏంటి మూరు?డిలాగా వ్యవహరిస్తావా? ప్రశ్నించవలసిన చోట ప్రతిమలా, ప్రతిఘటించవలసినటువంటి చోట మౌనంగా ఉంటే తె సంగతి .కన్న ప్రేమ పంచకుండా కాటేస్తారు. పిల్లల ప్రేమ అందకుండా అడ్డుమొస్తారు. పెద్దలు సంపాదించిన ఆస్తిపాస్తులను లెక్క చేయరు. సంపద అంతా తమ ఖాతాలోనే వేసుకుంటారు. ఆ మాటకు భర్త కూడా మౌనంగా సై అంటారు. మధ్యలో వచ్చిన భార్యను కొద్ది సేపు వివాధాలలోకి లాగకుండా కొద్దిసేపు ఆగుదాం. కానీ కన్న కొడుకుగా తల్లిదండ్రుల కడుపులో పుట్టిన నీకు సిగ్గు, లజ్జ, అభిమానం లేకపోతే ఎలా? కనీసం 20 ఏళ్ల పాటు నిన్ను పెంచి పెద్ద చేసి అనారోగ్యం ఏర్పడిన, ఆకలితో మాడిన, అలసట తీర్చింది అన్ని తానై నీ కడుపు నింపింది. .తప్పటడుగుల మధ్యన పలుసార్లు భూమి మీద పడ్డప్పుడు, దెబ్బలు తాకినప్పుడు, తలకు గాయాలైనప్పుడు ఆందోళన చెందింది. అయ్యో నా కొడకా! అంటూ అలమటించి ఏడ్చి ఏడ్చి కన్నీరు కార్చింది. ఆకో అలమో పెట్టి దెబ్బల గాయం నయం చేసింది. ఆ కృతజ్ఞత మరిచిపోయినావా ద్రోహి! నీ తల్లి పోషించిన పాత్ర, కుటుంబానికి చేసిన మేలు, నీకు చేసిన సేవ, నిన్ను మనిషిగా చేసి దిద్దిన యావ, నీ భార్యకు నువ్వు చెప్పలేదు ఆమె అర్థం చేసుకోలేదు. అందుకే అత్తమామలు మనకేమి చేసినారు అని మౌనంగా నిన్ను తన వైపు తిప్పుకున్నది. తల్లిదండ్రుల మీద మనసు లేకుండా కసిదీరా నిన్ను కాటేస్తూనే ఉన్నది . 50ఏళ్ళు దాటినా చర్మం ముడతలు పడిపోతున్న ఇంకా వయసు మీద ఉన్నట్టుగానే నటిస్తున్నారు. నీ దరిదాపులకు నీ అత్తమామలను రాకుండా జాగ్రత్త పడుతున్నారు. మీ ఇంటి ముచ్చట్లు తెలవకుండా అడ్డుకుంటున్నారు. కనీసం మిమ్ముల పలకరించి యోగక్షేమాలు అడిగి కుటుంబ విషయాలను తెలుసుకుందామని తపన పడిన వారిని మచ్చుకైనా ఇంట్లోకి రానివ్వరు. నీ ముచ్చట్లు చెప్పరు. స్త్రీ సాన్నిహిత్యంలో ఎక్కడ బంగపాటు సంభవిస్తుందోనని తల్లిదండ్రులని కూడా కొడుకు పక్కనపెట్టి కట్టుకున్న భార్యకు సలాం చేసి బానిసగా బతుకుతున్నాడు చుట్టూ తిరుగుతున్నాడు. అయ్యవ్వ లను మాత్రం ఆమ డ దూరంలో ఉంచుతున్నాడు. ఎక్కడైనా బుద్ధిమంతుడైన కొడుకు ఉంటే అయ్యవ్వల నువ్వు చూసుకుందామని ఆశపడితే భార్య పిల్లలు నరకం చూపిస్తున్నారు. బ్రతుకు మీద ఆశ లేకుండా చేస్తున్నారు. ఇక ఈ జీవితం చాలుననే విధంగా క్షోభకు గురిచేస్తున్నారు. .ఇది ఎక్కడో ఒకచోట జరిగిన సంఘటనకు పరాకాష్ట మాత్రం కాదు ప్రతి కుటుంబంలో నిరంతరం జరుగుతున్నటువంటి ఒక ఆందోళన, ఆవేదన, అమానవీయ దుస్థితికి పరాకాష్ట. వృద్ధుల పట్ల చట్టాలు బలంగా ఉన్నాయని చెప్పుకున్న, తల్లిదండ్రులను పోషించకపోతే చట్టాలు శిక్షిస్తాయని హెచ్చరికలు చేసిన, జైలు శిక్ష జరిమానాలు అమలులో ఉన్న ఆచరణలో మాత్రం అన్ని నిండు సున్నా. కారణం చట్టాలు న్యాయానికి చాలా తేడా ఉంటుంది. అమలయే చోట సహకరించే వాళ్ళు ఉండడం లేదు ఒకవేళ అందుబాటులో వృద్ధులు ఉన్నప్పటికీ వాళ్ళ గతి అంతే కదా అందుకే వాళ్ళు మాట్లాడే స్థితిలో లేరు వాళ్ళ కొడుకు కూడాను సహకరించే పరిస్థితిలో అసలే ఉండరు. కనిపించిన తల్లిదండ్రుల కంట్లో నలుసుగా కొడుకు మారితే అంతకుమించిన దౌర్భాగ్యం మరొకటి ఉండదు. అట్లనే అందరూ అలా లేరు. అలాగే ఎక్కడో పుట్టిన కోడళ్ళు కూడా కన్న తల్లిదండ్రుల కంటే మిన్నగా అత్తమామలను చూసుకుంటున్న ఆత్మీయులు కూడా ఉన్నారు. అయితే వారి శాతం ఎంత వారి ప్రభావం ఎంత? కనువిప్పు కలగాలి, మనుషులుగా మారాలి, మానవత్వం చిగురించాలి. ఈ ఇబ్బందులు, అణచివేత, వివక్షత తల్లిదండ్రులకు అత్తమామలకు మాత్రమే కాదు నాకు కూడా వర్తిస్తాయి అని ప్రతి ఒక్కరు అనుకుంటేనే మంచిది. ఎందుకంటే నీ కొడుకులు కూడా ఊరుకోరు జాగ్రత్త! నా కొడుకులు మంచి వాళ్ళని సంబరపడి మురిసిపోకు! అనచివేసి ఆందోళనకు గు రిచేసి అక్కసు తీర్చుకునే రోజు దగ్గరలోనే ఉంది అని మర్చిపోకు! అందుకే తోటి మనిషిని సాటి మనిషిగా చూడడం నేర్చుకుందాం! తల్లిదండ్రులను గౌరవించడం నిర్విరామంగా కొనసాగిద్దాం! ఒకరింట పుట్టిన కోడలు తన ఇంట పుట్టిన బిడ్డ సమానమే అని సాటి చెబుదాం! అత్తకు ఒక నీతి తల్లికి ఒక నీతి అని సగర్వంగా ప్రకటించి అమలు చేస్తున్నటువంటి కొంతమంది ఆడపడుచులకు అక్క చెల్లెళ్లకు విజ్ఞప్తి చేద్దాం! ఈ వివక్షత మార్గాలని మార్చుకోవాలని మానాలని మానవీయ కోణంలో ఆలోచించాలని మరిచిపోవద్దని మరపు రావద్దని అవసరమైన చోట మౌనంగా ఉండకూడదు అని మానవత్వాన్ని ప్రదర్శించాలని మరీ మరీ కోరుకుందాం. ఇక ఇంటబుట్టిన కన్నకొడుకే కర్కసుడై కాటు వేసినటువంటి దౌర్భాగ్య పరిస్థితులకు తగిన శాస్తి జరగాలి సమాజం శిక్షించాలి. “భార్యాభర్తలు గా మీరు కలిసి అత్తమామలను తల్లిదండ్రులను గౌరవించండి. రేపు మీ బతుకు కూడా సుభిక్షంగా సాగాలంటే ఇది తప్పనిసరి. ఎందుకంటే మిమ్ములను చూసి మీ కొడుకులు నేర్చుకుంటారు. తరిమి తరిమి ఉరవతలికి సాగనంపుతారు. ఆ దుస్థితి రాకముందే ఆలోచించుకోండి మనుషుల్లో కలవండి.

# యుఎఇ-భారత్ సంబంధాలు ఇకపై కేవలం చమురుపై ఆధారపడి ఉండవు



భారతదేశంయుఎఇ సంబంధం కేవలం సంఖ్యలు, ఒప్పందాల గురించి కాదు.. ప్రజల గురించి అని ఆయన అన్నారు. 35 లక్షల మంది భారతీయులు ఈ స్నేహానికి 'జీవన వారధి' అని అన్నారు. దుబాయ్ గ్లోబల్ సమ్మిట్‌లో భారతదేశంయుఎఇ మధ్య బలమైన సంబంధాల సంగ్రహావలోకనం కనిపించింది. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి వర్చువల్‌గా మాట్లాడుతూ..గతంలో రెండు దేశాల మధ్య సంబంధం చమురు వ్యాపారంపై ఆధారపడి ఉండేదని, కానీ ఇప్పుడు చమురుయేతర వాణిజ్యంలో 50 శాతం కంటే ఎక్కువ వాటాతో భారత దేశంయుఎఇ సంబంధం మరింత బలపడిరదని అన్నారు. యుఎఇలో నివసిస్తున్న 35 లక్షల మంది భారతీయులు ఈ స్నేహానికి వారధిగా ఆయన అభివర్ణించారు. భారతదేశంయుఎఇ సంబంధం కేవలం సంఖ్యలు, ఒప్పందాల గురించి కాదు.. ప్రజల గురించి అని ఆయన అన్నారు. 35 లక్షల మంది భారతీయులు ఈ స్నేహానికి 'జీవన వారధి' అని అన్నారు. రెండు దేశాల మధ్య శక్తి, వాణిజ్యం, సంస్కృతి లోతైన బంధాన్ని కూడా ఆయన ప్రశంసించారు. గ్రీన్ ఎనర్జీ, ఆహార భద్రత, డిజిటల్ కనెక్టివిటీ, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి వంటి కొత్త రంగాలలో రెండు దేశాల భాగస్వామ్యం పెరుగుతుందన్న విషయాన్ని కూడా హర్దీప్ సింగ్ పూరి హైలైట్ చేశారు. శుద్ధి చేసిన పెట్రోలియం, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్‌ఫోన్‌లు, రసాయనాల ఎగుమతులు భారత దేశ ఆర్థిక బలాన్ని చూపిస్తాయని పూరి అన్నారు. పెరుగుతున్న వినియోగం, ఎగుమతులు, తయారీ కారణంగా భారతదేశం ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. యుఎఇలో నిర్మించిన ఆలయానికి ప్రాముఖ్యత:

ఈ సమ్మిట్ సందర్భంగా మంత్రి పూరి భారతదేశం, యూఏఈ చారిత్రక, మత పరమైన అంశాల గురించి కూడా మాట్లాడారు. రెండు దేశాల చరిత్ర, సంస్కృతి అనేక కారణాల వల్ల ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉన్నాయని ఆయన అన్నారు. యూఏఈలో నిర్మించిన స్వామినారాయణ ఆలయం, దాని స్థాపన చాలా ముఖ్యమైనదని, అలాగే యూఏఈ లౌకిక స్ఫూర్తి వల్లనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. అలాగే, యూఏఈలో ఉన్న భారతీయులు రెండు దేశాల మధ్య సంబంధాలకు బలమైన స్తంభాలు అని ఆయన అభివర్ణించారు. గత సంవత్సరం నవంబర్‌లో తొలి గ్లోబల్ సమ్మిట్ జర్మనీలోని స్టట్‌గార్ట్‌లో జరిగింది. ఈసారి దీనిని దుబాయ్‌లో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం దుబాయ్ ఎడిషన్ సమ్మిట్ థీమ్ భారతదేశంయుఎఇ భాగస్వామ్యం ఫర్ ప్రోస్పెరిటీ అండ్ ప్రోగ్రెస్. ఈ సమ్మిట్ రెండు దేశాల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడంలో ఒక మైలురాయిగా నిరూపితమవుతోంది. ఈ సందర్భంగా రాజకీయ కారిడార్ల నుండి వ్యాపార ప్రపంచం వరకు అనేక మంది పెద్ద పేర్లు పాల్గొంటున్నారు.





# హైదరాబాద్ విమానాశ్రయం విస్తరణ..!

- రూ.14,000 కోట్లతో కొత్తగా మరో టెర్మినల్, రన్‌వే ఏర్పాటు
- 2029 సెప్టెంబరు నాటికి విస్తరణ పూర్తి

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని (ఆర్‌జీఐఏ) పెద్దఎత్తున విస్తరించాలని ఎయిర్‌పోర్టు నిర్వహణ సంస్థ జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్) భావిస్తోంది. ఇందుకోసం వచ్చే మూడేళ్ల కాలంలో దాదాపు రూ.14,000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు జీహెచ్ఐఏఎల్ ఒక అంతర్గత డాక్యుమెంట్‌లో పేర్కొంది. ఈ విస్తరణలో భాగంగా ప్రస్తుత టెర్మినల్‌ను విస్తరించటంతో పాటు కొత్తగా మరో టెర్మినల్‌ను రన్‌వేను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం (202627)లో ఈ పనులు ప్రారంభించి 2029 సెప్టెంబరు నాటికి ఈ విస్తరణ పనులు పూర్తి చేయాలని జీహెచ్ఐఏఎల్ భావిస్తోంది. ఎందుకంటే ? ఏటా 3.4 కోట్ల మంది ప్రయాణికులు, గంటకు 42 విమానాలు రాకపోకలు సాగించేందుకు వీలుగా జీఎంఆర్ గ్రూప్ శంషాబాద్ ఎయిర్‌పోర్టును నిర్మించింది. 201718లో 1.83 కోట్లుగా ఉన్న ప్రయాణికుల సంఖ్య ఏటా 7.1 శాతం వృద్ధి రేటుతో గత ఆర్థిక సంవత్సరం 2.95 కోట్లకు చేరింది. రాకపోకలు సాగించే విమానాల సంఖ్యా గంటకు 36కు చేరింది. అంటే ఎయిర్‌పోర్టు త్వరలోనే గరిష్ఠ సామర్థ్యానికి చేరువవుతోంది. దీంతో వెంటనే విమానాశ్రయం సామర్థ్యాన్ని విస్తరించాల్సిన అవసరం ఏర్పడిరది. దీంతో ప్రస్తుత టెర్మినల్ ప్రయాణికుల వార్షిక సామర్థ్యాన్ని 3.4 కోట్ల నుంచి 4.7 కోట్లకు విస్తరించడంతో పాటు కొత్తగా 2 కోట్ల మంది ప్రయాణికులు, 46 నుంచి 47 విమానాలు రాకపోకలు సాగించేలా ఇంకో టెర్మినల్, 3,800 మీటర్ల పొడవైన రన్‌వే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడిరది. ఈ విస్తరణ, ఆధునీకరణను అధునాతన సదుపాయాలతో పూర్తి చేయాలని జీహెచ్ఐఏఎల్ భావిస్తోంది. కొత్తగా ఏర్పాటు చేసే రన్‌వేలో క్యాటగిరి1 ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండిరగ్ సిస్టమ్, అధునాతన నావిగేషన్ పరికరాలను ఏర్పాటు చేయనుంది. దీంతో రన్‌వే సరిగా కనిపించక పోయినా పైలెట్లు విమానాలను సురక్షితంగా ల్యాండిరగ్ చేయగలుగుతారు.

# వంట నూనె ధరలు తగ్గించేందుకు మాస్టర్ ప్లాన్..




మలేషియా భారతదేశానికి పామాయిల్‌ను ప్రధానంగా సరఫరా చేస్తుంది. కానీ ఒక ప్రభుత్వ సంస్థ పామ్ విత్తనాలను సరఫరా చేయడానికి ఒప్పందంపై సంతకం చేయడం ఇదే మొదటిసారి. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి భారతదేశం దేశీయంగా పామాయిల్ సాగును ప్రోత్సహిస్తున్న సమయంలో ఈ చర్య తీసుకోవడం జరిగింది. దేశంలో అతిపెద్ద ఎఫ్ఎంసీజీ కంపెనీలలో ఒకటైన పతంజలి, దేశంలో వంట నూనెల ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ఒక మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఇందుకోసం, పతంజలి మలేషియాతో కలిసి పనిచేస్తోంది. మలేషియా ప్రభుత్వ సంస్థ సవిత్ కినాబాలు గ్రూప్ ఇప్పటివరకు పతంజలి గ్రూప్‌కు 15 లక్షల ఫామ్ విత్తనాలను సరఫరా చేసింది. మలేషియా ప్రభుత్వ సంస్థ పతంజలి గ్రూప్‌తో ఐదు సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేసింది. ఇది 2027లో ముగుస్తుంది. ఈ మధ్య కాలంలో ఏజెన్సీ మొత్తం 40 లక్షల ఫామ్ విత్తనాలను సరఫరా చేస్తుంది. మలేషియా భారతదేశానికి పామాయిల్‌ను ప్రధానంగా సరఫరా చేస్తుంది. కానీ ఒక ప్రభుత్వ సంస్థ పామ్ విత్తనాలను సరఫరా చేయడానికి ఒప్పందంపై సంతకం చేయడం ఇదే మొదటిసారి. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి భారత దేశం దేశీయంగా పామాయిల్ సాగును ప్రోత్సహిస్తున్న సమయంలో ఈ చర్య తీసుకోవడం జరిగింది. ఈ ఒప్పందంపై సావిత్ కినాబాలు గ్రూప్ ఫామ్ విత్తన సంబంధిత అనుబంధ సంస్థ సంతకం చేసింది. ఈ అనుబంధ సంస్థ ప్రతి సంవత్సరం పది మిలియన్ పామ్ విత్తనాలను ప్రాసెస్ చేస్తుంది. పతంజలి గ్రూప్ తో 40 లక్షల ఫామ్ విత్తనాల సరఫరా కోసం ఐదేళ్ల ఒప్పందంపై సంతకం చేశామని గ్రూప్ సీడ్ యూనిట్ జనరల్ మేనేజర్ డాక్టర్ జుర్రైని తెలిపారు. ఇప్పటివరకు 15 లక్షల విత్తనాలను పంపిణీ చేశామని చెప్పారు. విత్తనాలను సరఫరా చేయడమే కాకుండా, కంపెనీ కన్సల్టెన్సీ సేవలను అందిస్తుందని, వ్యవసాయ నిపుణులు ఉత్పత్తి ప్రదేశాన్ని సందర్శిస్తారని, నాటిన విత్తనాల నాణ్యతను పర్యవేక్షిస్తామని అధికారి తెలిపారు. భారతదేశంలో నాటిన తమ ఫామ్ విత్తనాలు మెరుగైన దిగుబడిని ఇస్తున్నాయని గ్రూప్ చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ నజ్లాన్ మొహమ్మద్ అన్నారు. ఈశాన్య ప్రాంతంలో నాటిన మొక్కలు మంచి స్థితిలో ఉన్నాయి. మలేషియా ప్రభుత్వం కొన్ని ప్రాంతాలలో ఫామ్ చెట్లను తిరిగి నాటడానికి సబ్సిడీలను అందిస్తోందని, కాబట్టి స్థానిక డిమాండ్‌ను తీర్చడానికి ప్రభుత్వ సంస్థ భారతదేశానికి విత్తనాల సరఫరాను పరిమితం చేయాల్సి ఉందని మొహమ్మద్ అన్నారు. అయితే, ఫామ్ విత్తనాలను సరఫరా చేయడానికి మరిన్ని భారతీయ కంపెనీలతో సహకరించడానికి ప్రభుత్వ సంస్థ ఆసక్తిగా ఉందని ఆయన అన్నారు. పతంజలి గ్రూప్ ఈశాన్య భారతదేశంలో ఒక పామాయిల్ మిల్లును ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఇది 2026 నాటికి పనిచేయడం ప్రారంభిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం, భారతదేశంలో దాదాపు 3,69,000 హెక్టార్ల ఫామ్ సాగు అవుతోంది. అందులో దాదాపు 1,80,000 హెక్టార్లు సాగుకు సిద్ధంగా ఉన్నాయి. సాగు విస్తీర్ణం నిరంతరం పెరుగుతోంది. 2024 నాటికి దాదాపు 3,75,000 హెక్టార్లకు చేరుకుంటుంది. సమీప భవిష్యత్తులో అదనంగా 80,000 నుండి ఒక లక్ష హెక్టార్లు జోడిరచడం జరుగుతుందని భావిస్తున్నారు. ప్రభుత్వం దీనిని 2030 నాటికి 66 లక్షల హెక్టార్లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా 28 లక్షల టన్నుల పామాయిల్ ఉత్పత్తి అవుతుంది.

### ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు వాడేవారికి బిగ్ అలర్ట్..

# జూలై 15 నుంచి పెద్ద మార్పులు

ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ కనీస మొత్తం బకాయి నిబంధనలో మార్పుతో ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, ఎస్‌బీఐ కార్డ్ మైల్స్ ఎలైట్, ఎస్‌బీఐ కార్డ్ మైల్స్ ప్రైమ్ వినియోగదారులకు క్రెడిట్ కార్డ్‌తో లభించే కాంప్లిమెంటరీ ఎయిర్ యాక్సిడెంట్.. మీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్ కార్డును ఉపయోగిస్తుంటే ఈ వార్త మీకు ప్రత్యేకమైనది. క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు చాలా పెద్ద మార్పులు జరగబోతున్నాయి. ఈ మార్పులు జూలై 15 తేదీ నుంచి జరగనున్నాయి. ఎస్‌బీఐ తన క్రెడిట్ కార్డ్ వినియోగదారుల కోసం అనేక మార్పులను ప్రకటించింది. దాని సమాచారాన్ని వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచారు. ఈ మార్పు క్రెడిట్ కార్డ్ బిల్లుపై చెల్లించాల్సిన కనీస మొత్తానికి సంబంధించినది. ఎస్‌బీఐ కార్డు కొత్త నిబంధనల ప్రకారం.. ఇప్పుడు మొత్తం బకాయి బిల్లు మొత్తంలో 2 శాతంతో పాటు, 100 శాతం జీఎస్‌టీ మొత్తం, ఈఎంఐ బ్యాలెన్స్, ఫీజులు, ఫైనాన్స్ ఛార్జీలు, ఓవర్‌లిమిట్ మొత్తం (ఏదైనా ఉంటే) కూడా కనీస బకాయి మొత్తంలో చేర్చనున్నారు. అందుకే మీరు మినిమమ్ బిల్లు చెల్లించకుండా పూర్తి బిల్లు చెల్లించడం ఉత్తమం. కనీస మొత్తం చెల్లించినట్లయితే చార్జీల వడ్డన భారీగా ఉండనుంది. క్రెడిట్ కార్డ్ చెల్లించాల్సిన కనీస మొత్తం ఎంత అనేది ఇక్కడ తెలుసుకోవడం ముఖ్యం. అందుకే ఇది మీ బకాయి బిల్లులో భాగం. మీరు ఖచ్చితంగా ప్రతి నెలా చెల్లిస్తారు. తద్వారా ఆలస్య చెల్లింపును నివారించవచ్చు. ఇది సాధారణంగా మీ మొత్తం బకాయి మొత్తంలో 2 శాతం లేదా 5శాతం ఉంటుంది. కానీ ఇది డిఫాల్ట్‌ను నివారించడానికి ఒక మార్గం మాత్రమే అని గుర్తుంచుకోండి. ఎందుకంటే దానిని చెల్లించిన తర్వాత కూడా మీపై వడ్డీ వసూలు చేస్తుంది బ్యాంకు. అటువంటి పరిస్థితిలో ప్రతి నెలా బకాయి ఉన్న క్రెడిట్ కార్డ్ బిల్లును సకాలంలో చెల్లించడం ముఖ్యం. ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ కనీస మొత్తం బకాయి నిబంధనలో మార్పుతో ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, ఎస్‌బీఐ కార్డ్ మైల్స్ ఎలైట్, ఎస్‌బీఐ కార్డ్ మైల్స్ ప్రైమ్ వినియోగదారులకు క్రెడిట్ కార్డ్‌తో లభించే కాంప్లిమెంటరీ ఎయిర్ యాక్సిడెంట్ కవర్ జూలై 15 నుండి నిలిపివేయనుంది. కంపెనీ నుండి కార్డుదారులకు రూ.1 కోటి వరకు ఉచిత బీమా కవర్ నిలిపివేసున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ప్రీమియం క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు ఈ సౌకర్యాన్ని అందిస్తుందని గమనించాలి. ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్, కార్డ్ పల్స్‌పై ఈ కవర్ రూ. 50 లక్షల వరకు ఉంటుంది. ఇది కూడా నిలిపివేయనుంది.

### ఫైనాన్షియల్ ప్లానింగ్ చేసుకోవాలా?

# 5 గోల్డెన్ పర్సనల్ ఫైనాన్స్ రూల్స్ ఇవిగో

ఆర్థిక భవిష్యత్‌పై లెక్కలు వేసుకుంటున్నారా ? అప్పులు, పెట్టుబడులు, కొనుగోలు శక్తి గురించి ఆలోచిస్తున్నారా ? అయితే ఈ 5 రూల్స్ తెలుసుకోండి రెక్కల గుర్రం లాంటి ద్రవ్యోల్బణానికి కళ్లెం పడుతోంది. మనదేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం తాజాగా ఆరేళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. సామాన్య ప్రజలకు ఇదొక గొప్ప వార్త. మరోవైపు దేశీయ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఈ సానుకూల పరిణామాల నడుమ సమర్థమైన ఫైనాన్షియల్ ప్లానింగ్ కోసం 5 చక్కటి రూల్స్‌ను ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. పెట్టుబడుల అంచనాల రూపకల్పన, వాటి వృద్ధి, అప్పుల నిర్వహణ వంటి వ్యవహారాలను సులభంగా చక్కబెట్టుకోవడానికి ఈ ఐదు రూల్స్ బాగా ఉపయోగపడతాయి.




డబ్బులు డబుల్ కావాలని ఎవరు మాత్రం కోరుకోరు. అందరికీ ఆ కోరిక ఉంటుంది. ఇది నెరవేరే లెక్క తెలియాలంటే రూల్ ఆఫ్ 72 గురించి తెలుసుకోవాలి. మన పెట్టుబడి ఎంతకాలంలో డబుల్ అవుతుందో ఈ రూల్ ద్వారా ఇట్టే తెలుసుకోవచ్చు. అదెలా అంటే.. మీ డబ్బులు డబుల్ కావడానికి ఎంత వార్షిక వడ్డీరేటు అవసరమో తొలుత తెలుసుకోండి. ఉదాహరణకు ప్రస్తుతం 8 శాతం వార్షిక వడ్డీరేటుతో డబ్బులు డబుల్ కావడానికి దాదాపు 9 సంవత్సరాల టైం పడుతుంది. 72తో వార్షిక వడ్డీరేటును భాగిస్తే ఎన్నేళ్లలో డబ్బులు డబుల్ అవుతాయో వెంటనే తెలిసిపోతుంది. భవిష్యత్తులో ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతుంది. ఆ ప్రభావాన్ని తట్టుకుంటూ పెట్టుబడి ఎంతమేర పెరుగుతుందనే అంచనాకు రావడానికి ఈ రూల్ బాగా దోహదపడుతుంది. పెట్టుబడి పోర్ట్‌ఫోలియో అనేది మన ఆర్థిక సామర్థ్యాన్ని, ఆదాయ స్థాయిని బట్టి నిర్మితమవుతుంది. మన పేరుపై ఉన్న వివిధ రకాల పెట్టుబడి సాధనాలన్నీ పోర్ట్‌ఫోలియోలో అంతర్గత భాగంగా ఉంటాయి. షేర్లు (ఈక్విటీలు), మ్యూచువల్ ఫండ్లు, బాండ్లు వంటివన్నీ పెట్టుబడి సాధనాలే. "100 మైనస్ ఏజ్" ఫార్ములా ద్వారా మన పోర్ట్‌ఫోలియోలో ఎంత భాగాన్ని ఈక్విటీలకు కేటాయించాలో తెలుసుకోవచ్చు. ఈ ఫార్ములా ప్రకారం.. 100 నుంచి మీ వయసును మైనస్ చేయండి. మైనస్ చేశాక ఎంత విలువ మిగులుతుందో అంత శాతం మేర ఈక్విటీలను మీరు కలిగి ఉండొచ్చన్న మాట. ఉదాహరణకు ఒక వ్యక్తి వయసు 30 ఏళ్లు అనుకుందాం. 100 నుంచి 30ని మైనస్ చేస్తే 70 మిగులుతుంది. అంటే మీరు 70 శాతం మేర ఈక్విటీలను కలిగి ఉండొచ్చు. మిగతా 30 శాతం మేర బాండ్లు, డిబెంచర్లు వంటివి కలిగి ఉండొచ్చు.

మనలో చాలామంది ప్రతినెలా ఈఎంఐలను చెల్లిస్తుంటారు. శాలరీ పడగానే అందులో కొంత భాగాన్ని ఈఎంఐ పేమెంట్ కోసం వదిలేస్తుంటారు. కొంత మందికైతే ఇలాంటి ఈఎంఐలు పెద్దసంఖ్యలో ఉంటాయి. దీంతో ప్రతినెలా వాటిని కట్టేందుకు నానా తంటాలు పడుతుంటారు. ఒక వ్యక్తి నెలవారీ నికర ఆదాయం (నెట్ ఇన్‌కమ్)లో ఈఎంఐలు అనేవి 40 శాతానికి మించకూడదని అంటారు. ఈ రూల్ ప్రకారం ఎవరైనా సరే అతిగా అప్పులు చేయకూడదు. నెలవారీ ఆదాయం నుంచి 40 శాతానికి మించి అప్పులకు చెల్లించకుండా జాగ్రత్తపడాలి. ఉదాహరణకు ఒక వ్యక్తికి ప్రతినెలా రూ.1 లక్ష ఆదాయం వస్తోందని అనుకుందాం. ఈ రూల్ ప్రకారం అతడికి ప్రతినెలా రూ.40వేల దాకా ఈఎంఐలు ఉండొచ్చు. ఈఎంఐల జాబితాలోకి వ్యక్తిగత రుణాలు, ఇంటి నిర్మాణ రుణాలు, క్రెడిట్ కార్డు బిల్లులు, వాహన రుణాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల రుణాలు వంటివన్నీ వస్తాయి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# దేశాన్ని బలోపేతం చేయండి

- నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ప్రతి ఒక్కరూ 'స్వదేశీ' మంత్రాన్ని పాటించాలని ప్రజలకు పిలుపు
- దేశీయ వస్తువుల వాడకంతోనే అభివృద్ధి, ఉద్యోగాల కల్పన సాధ్యమని స్పష్టం
- ముంబై ఉగ్రదాడి తర్వాత యూపీఏ ప్రభుత్వం బలహీనంగా వ్యవహరించిందని విమర్శ
- మహారాష్ట్రలో అఘాడీ ప్రభుత్వం అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేసిందని ఆరోపణ
- వికసిత భారత్ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటన



దేశ ప్రజలు 'స్వదేశీ'ని స్వీకరించి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బుధవారం నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశంలో అభివృద్ధి వేగవంతం అవ్వడమే కాకుండా, యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ గర్వంగా 'స్వదేశీ' అని చెప్పాలి. ఇది ప్రతి పౌరుడికి, మార్కెట్‌కు ఒక మంత్రంలా మారాలి. ప్రజలు దేశీయ వస్తువులను కొనుగోలు చేసి, వాటినే బహుమతులుగా ఇస్తే ఆ డబ్బు తిరిగి మన ఆర్థిక వ్యవస్థకే చేరుతుంది. తద్వారా వృద్ధి, ఉపాధి పెరుగుతాయి'' అని ప్రధాని మోదీ వివరించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దేశానికి, ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ఇటీవల ముగిసిన నవరాత్రుల్లో అమ్మకాలు భారీగా జరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గత యూపీఏ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత పాకిస్థాన్‌పై ఎందుకు దాడి చేయలేదని, ఎవరి ఒత్తిడితో ఆనాటి ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుందో దేశం తెలుసుకోవాలనుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ బలహీన విధానాల వల్లే ఉగ్రవాదులు రెచ్చిపోయారని, దేశ భద్రత బలహీనపడిరదని ఆరోపించారు. తమ ప్రభుత్వానికి మాత్రం దేశ భద్రతే అత్యంత ప్రాధాన్యమని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని గుర్తుచేశారు. అంతేకాకుండా, మహారాష్ట్రలోని గత మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం అనేక అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేయడం వల్ల దేశానికి తీవ్ర నష్టం వాటిల్లిందని మోదీ విమర్శించారు. నవీ ముంబై విమానాశ్రయం, ఇతర కనెక్టివిటీ ప్రాజెక్టులతో ముంబై నగరం ప్రపంచస్థాయి వృద్ధి కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ''ఈ ఎయిర్‌పోర్ట్ 'వికసిత భారత్' సంకల్పానికి ప్రతీక. దీని ద్వారా రైతులు తమ ఉత్పత్తులను యూరప్, గల్ఫ్ దేశాలకు సులభంగా ఎగుమతి చేయవచ్చు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు లబ్ధి చేకూరుతుంది'' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ముంబై మెట్రో లైన్ 3 చివరి దశను కూడా ప్రారంభించారు. దీంతోపాటు 'ముంబై వన్ యాప్', యువతకు ఉపాధి ఆధారిత శిక్షణ అందించే 'ముఖ్యమంత్రి షార్ట్‌టర్మ్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రామ్ (%ాుజుూ%)'ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజల కోసం విశేష కృషి చేసిన లోక్‌నేత డీబీ పాటిల్ సేవలను ఆయన స్మరించుకున్నారు.

## బీహార్ ఎన్నికలు: ఎన్డీఏలో సీట్ల కలహం - ఐక్యతకు పరీక్ష



బీహార్ అసెంబ్లీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. అయితే ఎన్నికలకంటే ముందే జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) లో అంతర్గత విభేదాలు బయటపడుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ అవామీ మోర్చా తమకు 15 సీట్లు ఇవ్వాల్సిందే అంటూ గట్టిగా పట్టుబడుతోంది. కోరినన్ని సీట్లు కేటాయించకపోతే పోటీకి దూరంగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

మాంఝీ తన రాజకీయ డిమాండ్‌ను మరింత ఆకర్షణీయంగా చూపించడానికి సోషల్ మీడియాలో ఒక కవితను మార్చి పోస్టు చేశారు. అది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చర్య ఎన్డీఏలోని ఇతర చిన్న మిత్రపక్షాలకు కూడా ధైర్యం ఇచ్చే అవకాశముంది. చిన్న పార్టీలు తమ ప్రాధాన్యతను గుర్తించమని పెద్ద పార్టీలకు సంకేతాలు ఇస్తున్నట్లుగా కనిపిస్తోంది. బీహార్‌లో ఎన్డీఏలో ప్రధాన భాగస్వాములు భారతీయ జనతా పార్టీ జదియు , మరియు హిందుస్తానీ అవామీ మోర్చా. ఈ త్రిపాక్షిక కూటమి కాగితం మీద బలంగా కనిపించినా, భూస్థాయిలో స్థానిక నేతల ఆకాంక్షలు, సీట్ల లెక్కలపై విభేదాలు కూటమి ఐక్యతను పరీక్షిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఇటువంటి అంతర్గత వివాదాలు కూటమి ప్రజాభిప్రాయాన్ని దెబ్బతీయగలవు. కూటమి నాయకత్వం సమయోచితంగా సమసమాధానం కనుక్కోలేకపోతే, ప్రతిపక్షాలు దీనిని పెద్దఎత్తున రాజకీయ ఆయుధంగా మలచుకునే అవకాశం ఉంది. మాంఝీ డిమాండ్ వెనుక రాజకీయ లెక్కలు ఉన్నా, అది ఒక పెద్ద సందేశాన్ని ఇస్తోంది ు చిన్నపార్టీలు ఇకపై పెద్దల నీడలో కాకుండా, సమాన భాగస్వామ్య హక్కులు కోరుతున్నాయి. బీహార్ ఎన్నికల ఫలితాలు ఈ కూటమి అంతర్గత సమీకరణాలపై ఎంత ప్రభావం చూపుతాయో చూడాలి.

# 24 గంటల్లో మరో ముగ్గురు చిన్నారుల మృతి..!




మధ్యప్రదేశ్‌లో దగ్గు సిరప్ మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి. 24 గంటల్లో మరో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి వరకు మధ్యప్రదేశ్‌లో కాఫ్ సిరప్ మరణాలు 20కి చేరాయి. చింద్వారాలో 17 మంది, పంధుర్నాలో ఒకరు, బేతుల్‌లో ఇద్దరు చనిపోయారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ఐదుగురు పిల్లలు ఇప్పటికీ ప్రాణాప్రాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ కేసులో దగ్గుమందు సిరప్ కంపెనీ యజమానిని అరెస్టు చేయనున్నారు. ఆయనను పట్టుకునేందుకు రెండు బృందాలు చెన్నై, కాంచిపురం చేరుకున్నాయి. దురదృష్టకర ఘటనలో 20 మంది పిల్లల ప్రాణాలు కోల్పోయారని మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రి రాజేంద్ర శుక్లా పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న ఉన్న పిల్లలకు దగ్గు సిరప్ ఇవ్వకుండా భారత ప్రభుత్వం, ఐసీఎంఆర్‌సీ అడ్వైజరీని పాటించాలని శుక్లా కోరారు. శుక్లా నిన్న నాగ్‌పూర్‌ను సందర్శించారు. ఐదుగురు పిల్లలు ఆసుపత్రిలో ఉన్నారని.. వారి కుటుంబాలను కలుసుకున్నట్లు చెప్పారు. పిల్లలను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ ప్రవీణ్ సోనితో సహా కొంతమంది ప్రైవేట్ వైద్యులు పిల్లలకు కోల్డ్రిఫ్ సిరప్ సిఫారసు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సిరప్ ఇచ్చిన కొద్ది గంటల్లోనే పిల్లల్లో కిడ్నీలు దెబ్బతినడం ప్రారంభించాయి. వారి పరిస్థితి క్షీణించి చనిపోయారు.

సిరప్‌లో విషపూరిత రసాయనాలు ఉన్నాయని, అవి శరీరంలోకి ప్రవేశించిన తర్వాత కిడ్నీలను దెబ్బతీస్తున్నాయని వైద్య పరీక్షల్లో తేలింది. అందుకే చాలా మంది పిల్లలు కిడ్నీ వైఫల్యంతో మరణించారని.. మరణాల సంఖ్య పెరగడంతో చింద్వారా జిల్లా యంత్రాంగం చర్యలను ముమ్మరం చేసింది. అదనపు కలెక్టర్ ధీరేంద్ర సింగ్ ఇప్పటివరకు 16 మంది చనిపోయారన్నారు. తీవ్రమైన ఆరోగ్య అత్యవసర పరిస్థితి అని, దీన్ని నివారించేందుకు అన్నిస్థాయిల్లో ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఐదు మెడికల్ స్టోర్లను మూసివేసి, అనుమానిత సిరప్ నమూనాలను ల్యాబ్ పరీక్ష కోసం అధికారులు పంపారు. పిల్లలకు ఎలాంటి దగ్గు సిరప్ ఇవ్వకుండా చూడాలంటూ అవగాహన కల్పిస్తున్నారు. ఇదిలా ఉండగా.. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించింది. ఇంతలో దర్యాప్తు పూర్తి పారదర్శకతతో జరుగుతోందని, దోషులను వదిలిపెట్టబోమని బీజేపీ పేర్కొంది.

## ఈసారి మాకే అనుకూలం

**- పాకిస్థాన్ రక్షణ మంత్రి**



భారత్‌తో యుద్ధం జరిగే అవకాశాలను కొట్టిపారేయలేమని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తమకు అనుకూల ఫలితాలు ఉంటాయని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. అయితే, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తాను కోరుకోవడం లేదని ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ముప్పు పొంచివున్న మాట వాస్తవమని ఆయన అన్నారు. ఒకవేళ యుద్ధం జరిగితే గతంలో కంటే మెరుగైన ఫలితాలు పాకిస్థాన్ సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో ప్రజలంతా ఒకరితో ఒకరు వాదించుకున్నా, విభేదాలు ఉన్నా భారత్‌తో యుద్ధం వస్తే మాత్రం ఐక్యంగా ఉంటామని ఆయన అన్నారు. చరిత్రను పరిశీలిస్తే భారత్ ఎప్పుడూ ఒకే దేశంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌ను భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఇటీవల హెచ్చరించారు. భారత్ పూర్తిగా సన్నద్ధంగా ఉందని, ఆపరేషన్ సిందూర్ సమయంలో మాదిరి సహనం ఈసారి ప్రదర్శించబోమని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రపంచ పటంలో నిలబడాలంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాలని, లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచి పెట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పైవిధంగా ప్రతిస్పందించారు.



## ఒక అడుగు ముందుకు వేయవలసి వచ్చింది

రాశి ఖన్నా .. వెండితెరపై అందాల జలతారు. పాలసరస్సులో తెల్ల తామరలాంటి రాశి ఖన్నాకి అభిమానులు పెరగడానికి ఎక్కువ కాలం పట్టలేదు. అందం .. అమాయకత్వం కలగలిసినట్టుగా ఉండటమే రాశి ఖన్నాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. ఆమె తన కెరియర్ ను మొదలుపెట్టిన కొత్తలో, అవకాశాల కోసం తొందరపడినట్టుగా కనిపించలేదు. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన పాత్రలనే పోషిస్తూ వెళ్లింది. ఈ ప్రయత్నంలో కొన్ని విజయాలు ఆమె ఖాతాలో చేరిపోయాయి. తొలినాళ్లలో రాశి ఖన్నా పెద్దగా స్కిన్ షో కూడా చేయలేదు. అయితే స్కిన్ షో చేయడానికి ఏ మాత్రం మొహమాటపడని కొంతమంది హీరోయిన్స్ నుంచి పోటీని తట్టుకోవడానికీ, బాలీవుడ్ దిశగా అడుగులు వేయడానికి రాశి ఖన్నా కూడా గ్లామర్ డోస్ పెంచే విషయంలో ఒక అడుగు ముందుకు వేయవలసి వచ్చింది. అయినా టాలీవుడ్ వైపు నుంచి ఆశించిన స్థాయిలో ఆమె ముందుకు వెళ్లలేదు. అందుకు కారణం వరుసగా ఫ్లాపులు ఎదురవుతూ ఉండటమే. ఈ నేపథ్యంలో 2022 తరువాత ఆమె తెలుగులో చేసిన సినిమా ఒకటి ఈ నెల 17వ తేదీన థియేటర్లకు వస్తోంది. ఆ సినిమా పేరే 'తెలుసుకదా'. సిద్ధూ జొన్నలగడ్డ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకి నీరజ కోన దర్శకత్వం వహించారు. మరో కథానాయికగా శ్రీనిధి శెట్టి కనిపించనుంది. చాలా గ్యాప్ తరువాత వస్తున్న రాశీ ఖన్నాకీ, 'జాక్' ఫ్లాప్ తరువాత వస్తున్న సిద్ధూకి ఈ సినిమా ఫలితం చాలా కీలకమనే చెప్పాలి.

## అందాల రాకుమారికి పెరుగుతున్న ఆఫర్లు!



కొంతమంది హీరోయిన్లకు స్టార్ హీరోల జోడీకట్టే ఛాన్స్ ఆరంభంలోనే వస్తుంది. మరికొంత మంది హీరోయిన్స్ కి అలాంటి అవకాశాలు కాస్త లేట్ గా వస్తాయి. ఇంకొంతమంది హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాలలో వేషాల కోసం తొందరపడకుండా, నిదానంగా తమ కెరియర్ ను కొనసాగిస్తూ ఉంటారు. అలాంటివారి ప్రతిభకు అదృష్టం తోడైతే భారీ సినిమాలు నేరుగా వచ్చి పలకరిస్తాయి. సంచలన విజయాన్ని దోసిట్లో పెడతాయి. అలాంటి హీరోయిన్స్ లో ఒకరిగా రుక్మిణి వసంత్ కనిపిస్తుంది. 'సప్త సాగరాలు దాటి' సినిమా చూసిన వారు, అమ్మాయి ఎంత పద్ధతిగా ఉంది అనుకున్నారు. ఈ మధ్య కాలంలో చీరకట్టులో ఇంత అందంగా ఉన్న హీరోయిన్స్ ను చూడలేదని చెప్పుకున్నారు. అయితే ఈ అమ్మాయి చీరకట్టులోనే బాగుంటుందనే అభిప్రాయాలు పెరుగుతూ ఉండటంతో, ఆ ముద్ర నుంచి బయట పడటానికి .. గ్లామరస్ గా మెరవడానికి రుక్మిణి ప్రయత్నం చేస్తూ వచ్చింది. సరిగ్గా ఆ సమయంలో వచ్చిన 'కాంతార చాప్టర్ 1' ఆమె ముచ్చట తీర్చింది. ఈ సినిమాలో యువరాణి పాత్రలో ఆమె గ్లామర్ ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ బద్ధకాన్ని వదిల్చి వేస్తోంది. ఈ నేపథ్యంలో కన్నడతో పాటు, తెలుగు .. తమిళ భాషల్లో ఆమెకి ఆఫర్లు పెరుగుతున్నట్టుగా తెలుస్తోంది. తెలుగు ఆడియన్స్ మాత్రం వెంకటేశ్ .. పవన్ కల్యాణ్ .. ప్రభాస్ వంటి సీనియర్ స్టార్ హీరోల సరసన నాయికగా ఈ బ్యూటీ సరిగ్గా కుదురుకుంటుందని అభిప్రాయ పడుతున్నారు. త్వరలోనే వారి ముచ్చట తీరుతుందేమో చూడాలి. ప్రస్తుతం ఆమె ఎన్టీఆర్ జోడీగా 'డ్రాగన్' చేస్తున్న సంగతి తెలిసిందే.

## హాట్ టాపిక్‌గా కిరణ్ అబ్బవరం కామెంట్స్



ఎస్ఆర్ కళ్యాణమండపం సినిమాతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. ఈ మూవీ తర్వాత బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులు చేస్తూ బిజీగా ఉన్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న ఈ టాలెంటెడ్ యాక్టర్ త్వరలోనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది కిరణ్ అబ్బవరం టీం. అయితే ఓ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో కిరణ్ అబ్బవరం చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. నాన్ తెలుగు హీరోల సినిమాలు తరచూ తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదలవుతుంటాయి. కానీ తెలుగు యాక్టర్లు మాత్రం ఇతర ప్రాంతాల్లో సినిమాలు విడుదల చేసుకోవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నాడు. గతేడాది దీపావళికి రిలీజైన చిత్రం . బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. అయితే తమిళనాడులో (డబ్బింగ్ వెర్షన్)మాత్రం విడుదల కాలేదు. దీంతో అంతా షాకయ్యారు. తమిళనాడులో విడుదల చేయాలని చాలా ప్రయత్నించామన్న కిరణ్ అబ్బవరం ఆ టైంలో పడ్డ ఇబ్బంది గురించి షేర్ చేసుకున్నాడు. కఠినమైన వాస్తవం ఏమిటంటే మాకు తమిళనాడులో స్క్రీన్లు దొరకవని చెప్పారు. మొదటి వారం ముగిసే వరకు అసలు తెలుగు వెర్షన్‌కు కూడా సరైన స్క్రీన్లు దొరకలేదు. ఆ తర్వాత ప్రేక్షకుల నుంచి డిమాండ్ ఉన్నప్పటికీ మాకు 10 స్క్రీన్లు మాత్రమే దొరికాయన్నాడు కిరణ్ అబ్బవరం.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in